నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం 6-2-2024 పేజీలు 9
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



# ప్రజల్ని గుండెల్లో పెట్టుకొని చూస్తా..

మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తా

రానున్న ఎన్నికల యుద్ధంలో వైసీపీ ఓడిపోవడం ఖాయం

తప్పక గెలుస్తాం! వస్తాం! అభివృద్ధి చేసి చూపిస్తాం!

- మాడుగులలో జరిగిన 'రా కదలిరా' బహిరంగ సభలో అధినేత చంద్రబాబు

2 లో



## విశాఖ టెస్టు భారత్ దే

### 106 పరుగుల తేడాతో విజయం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్ :** హోరాహోరీగా సాగిన ఇండియా, ఇంగ్లాండ్ రెండో టెస్టులో ఇండియా విజయం సాధించింది. ఇంకా ఓ రోజు మ్యాచ్ మిగిలి ఉండగానే ఇండియా బౌలర్ల ధాటికి ఇంగ్లాండ్ క్రికెటర్లు చేతులెత్తేశారు. రెండు మ్యాచ్‌లు అయ్యే మిగతా 2లో

## అధికార వైకాపా స్వార్థ రాజకీయాలు మానుకోవాలి

తాగునీటి సరఫరాలో పార్టీల ప్రమేయమా

టీడీపీ ఇన్‌చార్జ్ బోనెల, ద్వారపురెడ్డిల ధ్వజం



**పార్వతీపురం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పక్షపాత ధోరణితో ఏలిక చేయాలని గ్రామాల్లో విడదీసి పాలించు సంస్కారాన్ని పెంచి పోషిస్తూ విద్వేషాలను రెచ్చగొడుతూ గ్రామ స్వరాజ్య ఆలోచన మూలాలను కించపరుస్తూ ముందుకు వెళ్లడం శోచనీయమని మిగతా 2లో

## 9 న డివార్మింగ్ డే

నులిపురుగులను పూర్తిగా నిర్మూలించాలి-జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** పిల్లల్లో రక్తహీనత, వివిధ రకాల అనారోగ్యానికి కారణమవుతున్న నులిపురుగులను నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 జాతీయ మిగతా 2లో

## పేదలందరికీ ఇళ్ల రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తి చేయాలి

- కుల గణన సర్వే, ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ లక్ష్యాన్ని చేరుకోవాలి

: జిల్లా కలెక్టర్ మనజిర్ జిలానీ సమూన్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలానీ సమూన్ అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తో కలసి ఆయన తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సోమవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్లో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరైన ఈ సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పేదల ఇళ్ళ పట్టాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నదని, క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు లేకుండా ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ఏ ఒక్క సచివాలయంలో కూడా సున్నా రిజిస్ట్రేషన్ ఉండరాదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు ఉంటే జిల్లా రిజిస్టార్ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**కులగణన పూర్తి కావాలి**

సమగ్ర కులగణన సర్వే జిల్లాలో 85 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 15 శాతం త్వరిగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రతీ తహశీల్దార్, ఎంపీడీవో తమ మండల పరిధిలో కనీసం 200 కుటుంబాల సమాచారాన్ని స్వయంగా పరిశీలించి క్రాస్ చెక్ చేసుకుని నివేదించాలని స్పష్టం చేశారు.



**ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేపట్టాలి**

జిల్లాలో 1.72 లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు ఇంకా పంపిణీ చేయాల్సింది ఉందని ఆలస్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ కార్డుల పంపిణీ కూడా వీటితో పాటు రానున్న మూడు రోజుల్లో శత శాతం పూర్తి చేయాలని, అందరి మొబైల్ ఫోన్లలో ఆరోగ్య శ్రీ యాప్ కచ్చితంగా డౌన్ లోడ్ చేయించాలని అన్నారు. దీన్ని ప్రాధాన్యత అంశంగా భావించాలని చెప్పారు.

**15వ ఆర్థిక సంఘ నిధులు సిద్ధం**

2022-23 సంవత్సరానికి గాను విడుదలైన 15వ ఆర్థిక సంఘ నిధులకు ఈ గ్రామ్ స్వరాజ్ వెబ్సైట్ లో పూర్తి స్థాయిలో బిల్లులు అప్ లోడ్ చేయాలని అన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి అన్ని కేటగిరీలలో 2248 విజేతలకు నగదు బహుమతి ప్రధానం చేయాల్సి ఉందని, వారిలో కొందరి ఆటగాళ్ళ బ్యాంకు అకౌంట్ వివరాలు ఇంకా అందుబాటులో మిగతా 2లో

## 'జగనన్నకు చెబుదాం'కు 132 వినతులు

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కు 132 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ హజరైయ్యారు. ఈ సందర్భంగా నగర్ మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 132 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా రెండవ జోన్ కు 11, 3వ జోన్ కు 12, నాలుగవ జోన్ కు 07, 5వ జోన్ కు 09, ఆరవ జోనుకు 18, 8వ జోన్ కు 50, జివిఎంసి మిగతా 2లో

## సంక్షేమం, అభివృద్ధికి కంకణం తురువోలు గ్రామం

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

- మరిన్ని అభివృద్ధి పనుల నిమిత్తం 20 లక్షల మంజూరు



దేవరాపల్లి / చీడికాడ, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :మండలంలోని తురువోలు గ్రామంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మాడుగుల నియోజకవర్గ వ్యాప్తం ఇదే గడప గడపకు చివరి కార్యక్రమం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామస్తులను అవ్వా తాతలను హక్కున చేర్చుకుని ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలో గడప గడపకు సంబరాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ముక్త కంఠం తో వైసిపి సంక్షేమ పథకాల అందుకున్న లబ్ధిదారులు హర్షం మిగతా 2లో

# ప్రజల్ని గుండెల్లో పెట్టుకొని చూస్తా

దేవరాపల్లి / కె. కోటపాడు, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ : ప్రజల్ని గుండెల్లో పెట్టుకొని రాష్ట్ర భవిష్యత్తు కోసం 100 అడుగులు ముందుకేస్తానని మీరు ఒక్క అడుగు ముందుకేసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన పార్టీలను అఖండ విజయంతో గెలిపించాలని తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లాలోని మాడుగుల నియోజకవర్గ పరిధిలో కె.కోటపాడు మండలం గొండుపాలెం గ్రామ సమీపంలో సోమవారం నిర్వహించిన తెలుగుదేశం పిలుస్తుంది.. రా కదలిరా బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొని ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేదికపై ఏర్పాటు చేసిన తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో రానున్న ఎన్నికల యుద్ధంలో తప్పక గెలుస్తామని.. టిడిపి జనసేన కలిసి అధికారంలోకి వస్తామని.. ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేరస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా వేలాదిగా తరలివచ్చిన జన సమూహాన్ని చూసి తాడేపల్లి పిల్లికి జ్వరం వస్తుందని, నిద్ర కూడా పట్టదని సీఎం జగన్ ని ఉద్దేశించి బాబు ఎద్దేవా చేశారు. మరో 64 రోజుల్లో వైసిపి ఇంటికి వెళ్లడం ఖాయమని అన్నారు. జగన్ పై తిరుగుబాటు ప్రారంభమైందని, తొందర్లో తుఫాన్ వస్తుందని అందులో వైసిపి కొట్టుకుపోతుందన్నారు. ప్రాంతం ఏదైనా సెంటర్ ఏదైనా అదే జోరు అదే స్పీడు కనిపిస్తుందన్నారు. జగన్ పాలనలో బటన్ నొక్కుడు తప్ప.. బుక్కుడు సంగతి తేల్చాలని బాబు అన్నారు. దీని కారణంగా ప్రజలపై 64 వేల కోట్ల రూపాయలు భారం పడుతుందన్నారు . బటన్ నొక్కుడు పుణ్యమని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, పన్నులు బదుడే బాదుడని విమర్శించారు. నాలుగున్నర ఏళ్లలో ఒక కుటుంబం పై ఎనిమిది లక్షలు భారం పడిందన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల్లో జాబ్ క్యాలెండర్ కు , మద్య నిషేధానికి, ఉద్యోగుల సిపిఎస్ రద్దుకు ఎందుకు బటన్ నొక్కలేదని, గుంతల పడిన రోడ్లకు, రైతుల ఆత్మహత్యల నివారణకు ఎందుకు బటన్ నొక్కలేదని సూటిగా ప్రశ్నించారు. టికెట్ ఎవరికి ఇచ్చినా గెలిపే లక్ష్యంమాడుగుల నియోజకవర్గంగొండుపాలెంలో ఏర్పాటు చేసిన



'రా.. కదలిరా' సభను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన పార్టీ ఇంచార్జ్ పీవీజీ కుమార్, పార్టీ నేత పైలా ప్రసాదరావు, మాజీఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కలిసి సభను విజయవంతం చేశారని

చంద్రబాబు ప్రశంసించారు.అయితే మాడుగుల టిక్కెట్టు ఒకరికి మాత్రమేకేటాయించడం జరుగుతుందని అన్నారు. పొత్తుల్లోజనసేనకు కేటాయించినా అందరూ కలిసి ఉమ్మడిఅభ్యర్థిని గెలిపించడానికి కృషి చేయాలన్నారు.సభలో సందడి చంద్రబాబుకు సత్కారం

'రా.. కదలిరా'

సభలో సందడి నెలకొంది. మండుటెండలో పండు వెన్నెలాల అంతా పసుపు మాయమైంది.పార్టీ శ్రేణులు టీడీపీ చీఫ్చంద్రబాబుకు నాగలి బహూకరించారు. అనంతరంఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన పలువురు నేతలుచంద్రబాబుకు పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు.ఈ సమావేశానికి భారీ స్థాయిలో ప్రజానీకం వచ్చారు. చంద్రబాబుకు ఖడ్గం బహుకరణ గొండుపాలెం సభలోసోమవారం టిడిపి అధినేత చంద్రబాబుకు రాష్ట్ర పార్టీప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుతనయుడు చింతకాయల విజయ్ ఖడ్గంబహుకరించారు.వరలోనుంచి ఖడ్గాన్ని బయటికి తీసినచంద్రబాబు ఫోటోకు ఫోజు ఇచ్చారు. వేదికపై పలువురుఆశావహులు చంద్రబాబును కలిసి మనసులో మాటనుఆయనకు తెలియజేశారు. చంద్రబాబు సభలో అనకాపల్లి సీటు ప్రస్తావ-నకె .కోటపాడు మండలంలో నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన సోమవారం నిర్వహించిన 'రా..కదలిరా'బహిరంగ సభలో మాజీ మంత్రి చింతకాయలఅయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అనకాపల్లి ఎంపీ సీటు కోసం చాలా మందితో పాటుతన కుమారుడు చింతకాయల విజయ్ దరఖాస్తుచేసుకున్నారని తెలిపారు. దరఖాస్తులు చంద్రబాబువద్దనే ఉన్నాయన్నారు. మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి దయవల్ల విజయ్ కు ఎంపీ సీటు ఇస్తేఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి, దాడి వీరభద్రరావు, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, పప్పల చలపతిరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జనసేన నాయకులు పంచకర్ల రమేష్ బాబు, శివ దత్తు, రాయపు రెడ్డి కృష్ణ, టిడిపి మాడుగుల నియోజకవర్గ నాయకులు ఇన్చార్జి పి వి జి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు,పైలా ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

## అధికార వైకాపా స్వార్థ రాజకీయాలు మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తాగునీటి సరఫరా లో కూడా పార్టీ విజేత విధానాలను చూస్తున్నారంటే అంతకంటే దౌర్భాగ్య పరిస్థితి మరొకటి ఉండదని గాలి నీరు నిప్పు పంచభూతాలు అందరికీ సమానమే నన్న ఆలోచనలను మరిచి స్వార్థ రాజకీయాలతో పార్టీలను అడ్డం పెట్టుకొని తాగునీటి సరఫరా లో వివక్ష చూపడం విచారకరమని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ బోనెల విజయచంద్ర మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ధ్వజమెత్తారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం ఎదుట నాయకులు శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున హాజరు కాగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో ఈ దయనీయ పరిస్థితి ఎదుర్కొందని గ్రామంలో పదివేలు ఉంటే తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతారని పార్టీ పట్ల అభిమానస్తులు ఎక్కువగా ఉన్నారని ఆయాబీజల నుండి నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు అన్న సంకుచిత ఆలోచనతో ప్రభుత్వ అధికారులను అడ్డం పెట్టుకొని వైకాపా నాయకులు గ్రామంలో కాపు వీధి, చాకలి వీధి, కొమ్మల వీధి ప్రాంతాలకు చెందిన కుటుంబాలకు తాగునీటి కొళాయిలు ఇవ్వక తాగునీటి కష్టాలను ఉద్దేశిపూర్వకంగా తెచ్చి పెడుతున్నారని ధ్వజమెత్తారు. పార్టీ విభేదాలు నేపథ్యంలో ఆయన కుటుంబాలకు తాగునీటి ఇబ్బందులు గురిచేయడం ఎంతవరకు సమంజసం అని అధికారులు కూడా వారికి వత్తాసు పలుకుతూ ముందుకు వెళ్తుండటం విచారకరమని ఇప్పటికైనా కళ్ళు తెరిచి గ్రామంలో అన్ని కుటుంబాలకు సమాన దామాషాలో తాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ తరపున మరింత ఉధృత కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ అధికారులు కళ్ళు తెరిచి ముందుకు వెళ్లే విధంగా చేస్తామని హెచ్చరించారు.అనంతరం గ్రీవెన్స్ లో కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కలిసి పరిస్థితిని వివరించారు స్పందించిన ఆయన తక్షణ చర్యల కోసం అధికారులను ఆదేశిస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు బార్నాల సీతారాం గొట్టాపు వెంకటరమణ కోరాడ నారాయణరావు మండల పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు జనసేన నాయకులు వీర మహిళ ఆగూరు మనీ పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ల రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

లేవని, వాటిని వెంటనే సేకరించాలని ఆదేశించారు.

**ఎన్నికల విధుల సిబ్బంది డేటా అప్లోడ్ చేయాలి**

అలాగే ఎన్నికల విధుల్లో భాగంగా ఆయా ప్రభుత్వ శాఖల సిబ్బంది వివరాలను ఎన్నికల పోర్టల్ లో త్వరిత గతిన అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో జిల్లా, మండలం, గ్రామం, హోదా తదితర వివరాలను అప్లోడ్ చేసి రెండు రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆయా ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, వైద్య, ఆరోగ్య శాఖ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల డేటా 100శాతం ఎంట్రీ కావాలని, ఇందుకు రెండు రోజుల గడువు మాత్రమే ఉందని చెప్పారు. తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు ఉన్నవారికి ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారు. సమావేశంలో సిపీవో ప్రసన్న లక్ష్మి, జెడ్పీ సీఈఓ అర్.వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవి కుమార్, డిఆర్డిఏ పీడీ విద్యా సాగర్, జిల్లా రిజిస్ట్రార్ కిల్లి మన్మధ రావు, ఐసిడిఎస్ పిడి బి. శాంతి శ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే.శ్రీధర్, బి.అర్. అర్ వంశధార ప్రాజెక్టు ఎస్ఈ డోల తిరుమలరావు, డుమా పీడీ చిట్టి రాజు, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవ రావు, మెప్మ పీడీ కిరణ్ కుమార్, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రార్ ఏ.వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో జగనన్నకు చెబుదాంకు 132 వినతులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యాలయానికి 25 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 02, రెవెన్యూ విభాగమునకు 07, ప్రజా ఆరోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 76, ఇంజినీరింగు విభాగమునకు 25, మొక్కల విభాగానికి 06, యు సి డి విభాగానికి 10 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు పి.రవికృష్ణరాజు, అదనపు కమిషనర్లు డా.వై.శ్రీనివాసరావు, డా.వి.సన్యాసి రావు, చీఫ్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానరు సురేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యదర్శి పి.నల్లనయ్య, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, డి.సి(ఆర్) ఎస్.శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజినీర్లు కృష్ణారావు, శాంసన్ రాజు, రామమోహనరావు, వేణుగోపాల్, డిపిఓ చంద్రిక, బయోలజిస్ట్ సాంబమూర్తి, సిపి మహాలక్ష్మి దొర, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన సైకో.. జగన్

## - మాజీ మంత్రులు అయ్యన్న, బండారు

దేవరాపల్లి / కె.కోటపాడు, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ : భారతదేశంలోని రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన సైకో జగన్ ను తరిమి కొట్టాలని టిడిపి మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మాడుగుల నియోజకవర్గం కె. కోటపాడు మండలంలోని గొండుపాలెంలో సోమవారం తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా నిర్వహించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర రాజధానితో పాటు రాష్ట్ర విభజన హామీను కూడా పక్కనపెట్టి కాలయాపన చేసిన ముఖ్యమంత్రి జగన్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సైకో జగన్ కక్ష సాధింపుతో రైతంగం ఇబ్బందులు పడుతుందన్నారు. వైసిపి పాలనలో అంతులేని అవినీతి, భూములు కబ్జా పెచ్చిమీరుతున్నాయన్నారు. అంతేకాకుండా అన్ని వర్గాల ప్రజలపై దోపిడీలు, దౌర్జన్యాలు ఇష్టానుసారంగా చేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో విశాఖకు రైల్వే జోన్ కోసం కనీసం భూమి కేటాయించలేని చేతగాని ప్రభుత్వం వైసిపిది అన్నారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రజలపై నిత్యవసరాల భారాన్ని పెంచి, పథకాల పేరుతో మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ కల్తీ మద్యం పేరుతో ప్రజల రక్తం పీల్చుతున్నారని, అమలు కానీ హామీలు ఇచ్చి కల్లబొళ్ళు కబుర్లు చెప్పిన వైసిపి ప్రభు త్వాన్ని ప్రజలు నమ్మరన్నారు. జిల్లా టిడిపి అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ జిల్లా మంత్రి తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ స్థలాన్ని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. చేతనైతే ఫ్యాక్టరీని ప్రారంభించి రైతులకు మేలు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే, జనసేన నాయకులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ టిడిపి జనసేన పొత్తు పవిత్రమైనదని ఈ పొత్తులో భాగంగా రాబోయే రోజుల్లో సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ నాయకులు, ఇన్చార్జి పివిజి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, జనసేన ఇన్చార్జి రాయపరెడ్డి కృష్ణ, జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు

# విశాఖ టెస్టు భారత్ దే

(మొదటి పేజీ తరువాయి)

సరికి సమ ఉజ్జీలుగా టీమిండియా, ఇంగ్లండ్‌లు నిలిచాయి. కీలకంగా మూడో టెస్ట్ మారనుంది. భారత్-ఇంగ్లండ్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ 1-1 సమమైంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో గెలుపొందగా, సోమవారం విశాఖపట్నంలో జరిగిన 2వ టెస్టులో భారత్ 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 1-1తో సమమైంది. దీంతో ఇప్పుడు మూడో మ్యాచ్‌పై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇండో-ఇంగ్లండ్ మధ్య మూడో మ్యాచ్ ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభం కానుంది. రాజ్‌కోట్‌లోని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సిరీస్‌లో ఆధిక్యం సాధిస్తుంది. అందుకే మూడో మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది. కాగా ఇంగ్లండ్‌తో జరిగే చివరి మూడు మ్యాచ్‌లకు భారత్ జట్టును టీమిండియా ఎంపిక చేయనుంది. ఇదివరకు మొదటి రెండు మ్యాచ్‌లకు మాత్రమే భారత జట్టను ప్రకటించింది బీసీసీఐ గాయపడిన రవీంద్ర జడేజా ఇంగ్లండ్ తో సిరీస్ నుంచి పూర్తిగా తప్పుకునే అవకాశం ఉంది. అలాగే తొలి రెండు మ్యాచ్‌ల నుంచి వైదొలిగిన విరాట్ కోహ్లి 3వ మ్యాచ్ ద్వారా పునరాగమనం చేయాలని భావిస్తున్నాడు. కేఎల్ రాహుల్ కూడా మూడో టెస్ట్ మ్యాచ్ కోసం జట్టులో చేరనున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియాను శుభమన్ గిల్ సెంచరీతో (104) ఆదుకున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో అక్షర పటేల్ (45), శ్రేయాస్ అయ్యర్ (29), లోయర్ ఆర్డర్‌లో రవిచంద్రన్ అశ్విన్ (29) రాణించడంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 255 పరుగులు చేసి ఇంగ్లండ్ ముందు 399 పరుగుల విజయలక్ష్యాన్ని ఉంచింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 14 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 67 పరుగులు చేసింది. బుమ్రా బౌలింగ్‌లో కీపర్ భరత్ అద్భుతమైన క్యాచ్ పట్టి ఓపెనర్ బెన్ డకెట్‌ను (28బీ 6 ఫోర్లు) అవుట్ చేశాడు. జాక్ క్రాలీ 29 నాటౌట్, రెహన్ అహ్మద్ 9 నాటౌట్‌తో క్రీజులో ఉన్నారు. ఆ తర్వాత వికెట్లు చక చకా పడిపోవడంతో మ్యాచ్ భారత్ వశమైంది. 106 పరుగుల భారీ ఆధిక్యంతో టీమిండియా విజయాన్ని అందుకుంది. దీంతో విశాఖ మరో సారి భారత్ విజయానికి బాటలు వేసినట్టయ్యింది.

మ్యాచ్ తిలకించిన రోజర్ బిన్నీ..!

భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అధ్యక్షుడు రోజర్ బిన్నీ ఆదివారం మ్యాచ్‌ను వీక్షించారు. ఏసీఏ కార్యదర్శి గోపినాథరెడ్డి, ఇతర ప్రతినిధులు అతనికి స్వాగతం పలికారు. ఆట ప్రారంభానికి ముందు స్టేడియంలో బీసీసీఐ జెండాను బిన్నీ ఆవిష్కరించారు. అతనితో పాటు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ చాముండీశ్వరినా?థ్ హాజరయ్యారు. నగర పోలీసు కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యనార్ గ్యాలరీలో కూర్చుని మ్యాచ్‌ను తిలకించారు. మూడో రోజు మ్యాచ్‌లో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సందడి చేశారు. సౌత్ ఎండ్ ఈస్ట్ లోవర్‌లో కూర్చుని పాల్ మ్యాచ్ చూస్తుండగా అభిమానులు అతనితో సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు.

# 9 న డివార్మింగ్ డే

(మొదటి పేజీ తరువాయి)

నులిపురుగుల నివారణా దినో త్సవం సందర్భంగా, పిల్లలందరిచేతా ఒకేరోజు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా మ్రింగించాలని సూచించారు. ఒక సంవత్సరం వయసు నుంచి 19 ఏళ్ల వయసు వరకూ అందరిచేతా ఈ మాత్రలను వైద్యులు సూచించిన డోసుల మేరకు మ్రింగించాలని చెప్పారు. అంతకుముందే నులిపురుగులు వల్ల కలిగే అనర్థాలపై ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు.జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవంపై కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరి చేతా ఆరోజు మధ్యాహ్నం భోజనం తరువాత ఒకేసారి ఈ మాత్రలను మ్రింగించాలని సూచించారు. చిన్నపిల్లలకోసం ముందుగానే మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారు 1 నుంచి 19 ఏళ్ల మధ్య సుమారు 3,58,067 మంది ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వీరికోసం 3,80,986 మాత్రలను సిద్ధం చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయితీ అధికారి, జిల్లా పరిషత్ సిఇఓ, డిఇఓ, డివిఇఓ, ఆర్ఐఓ, ఐసిడిఎస్ పిడి, డిఆర్‌డిఏ పిడి, డిపిఆర్ఓ, డిసిహెచ్ఎస్, వివిధ సంక్షేమ శాఖల అధికారులు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులతోపాటు మహిళా సంఘాల సభ్యులకు కూడా ఈ మాత్రల వినియోగంపై ముందుగానే అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ ఎస్.భాస్కరావు, డిఇఓ లింగేశ్వరరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధికి కంకణం తురువోలు గ్రామం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యేక్ష , పరోక్ష ప్రజయోజనంతో వందలాది గ్రామ ప్రజానీకానికి రూ 26,14,90,874 /- కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని, అభివృద్ధి పనుల నిమిత్తం రూ ,93,24,000/- కోట్ల రూపాయల గ్రామానికి ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న పలు రోడ్ల శిలఫలకాలను ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహం అవిష్కరణ. గ్రామంలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని, అవరణలో ఏర్పాటు చేసిన అంబేత్కర్ విగ్రహానికి అవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మంత్రి స్తానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి లాలం జానకి, ఎంపిపి కురచా జయమ్మ, పార్టీ అధ్యక్షులు రాజబాబు, యువజన విభాగం అధ్యక్షులు స్వామి నాయుడు, దేవరాపల్లి మండల వైసిపి పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు గ్రామ, మండలస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐదుకోట్ల అమర్ ఐదు వందల కోట్లకు ఎదిగారు

**ఆ సమాచారం తోనే అమర్ తలరాతను మార్చేసిన జగన్**
**ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కి తెలియకుండా ఆయన పేరిట భారీ స్కామ్ లు**
**అమర్ -కో అక్రమ ఆస్తులపై సిబిఐ విచారణ జరపాలి**
**జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్**




విశాఖపట్నం, ఫిబ్రవరి 5:-రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్యమంత్రి జగన్ పేరుచెప్పి ఆయనకు తెలియకుండా ఐదు వందల కోట్ల రూపాయలను సంపాదించడం వల్లే టికెట్ పోయిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. సోమవారం పౌర గ్రంథాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మంత్రులలో చిన్నవాడైన అమర్నాథ్ కు ఎంతో ప్రేమతో ముఖ్యమంత్రి జగన్ కీలక మైన శాఖలు అప్పగిస్తే ఉత్తరాంధ్రా సీనియర్ మంత్రులు, చివరకు ముఖ్యమంత్రి షాక్ అయ్యేవిధంగా వందల కోట్లు సంపాదించారని పేర్కొన్నారు. ఆ కారణంగానే కోడిగుడ్డు మంత్రి అమర్ కు ఇటు ఎం ఎల్ ఏ సీటు, అటు ఎం పీ సీటు దక్కలేదని, అందుకే తన తలరాత జగన్ రాస్తారంటూ మెట్ట వేదాంతం వల్లిస్తున్నాని ఎద్దేవా చేశారుగంగవరం పోర్టు ను జగన్ అమ్మేస్తే... అందులోకి రూ.200 కోట్ల స్క్రాప్ ను మర్ అమ్మేశారువేల కోట్ల లంచాల కోసం గంగవరం పోర్టులోని ప్రభుత్వ వాటాలను జగన్ అదానీకి అమ్మేస్తే అదే బాటలో అక్కడ నిల్వ వున్న రూ. 200 కోట్ల విలువైన స్క్రాప్ ను ఏకంగా జగన్ పేరు చెప్పి అమర్ అమ్మేసుకొన్నారు. విజయ నగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న శ్రీను, విశాఖ రూరల్ పార్టీ అధ్యక్షుడు, అమర్ బినామీ అయిన బొద్దేటి ప్రసాద్, మాజీ జడ్పీటీసీ, జిల్లా రైతు సలహ మండలి అధ్యక్షుడు చిక్కాల రామారావులతో కలసి ఈ వ్యవహారాన్ని జాగ్రత్తగా చక్కబెట్టేశారు. సాటి వైఎస్సార్ కాంగ్రెస్ శాసనసభ్యడు కరణం ధర్మశ్రీ ఈ కుంభకోణాన్ని ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లేంత వరకూ తెలియకపోవడం పట్ల షాక్ కు గురైయ్యారు.పాయకరావుపేట దక్కన్ కెమికల్స్, నక్కపల్లి హెటిరో డ్రగ్స్ లోనూ కుంభకోణాలేపరిశ్రమల మంత్ర హోదాలో విశాఖకు కొత్త పరిశ్రమలను తీసుకురాకపోగా వున్న కంపెనీలను బెదిరించి కోట్లలో అమర్ గ్యాంగ్ లబ్ధి పొందినట్లు తెలిసింది. దక్కన్ కెమికల్స్, హెటిరో డ్రగ్స్ వంటి పరిశ్రమల నుచ్చే కాకుండా పరవాడ ఫార్మా సిటీ లో, అచ్యుతపురం సెజ్ లలో పూడిమడక ఫార్మా కంపెనీల లో భారీగా వసూలు చేయడం తో పాటు వాటికి బొగ్గు సరఫరా చేసే కాంట్రాక్ట్ ను తీసుకొన్నారని ముఖ్యమంత్రికి ఫిర్యాదులు వెళ్లాయి.

**భోగాపురం విమానాశ్రయం కాంట్రాక్టు వీరిదే**

గుడివాడ అమర్ బ్యాచ్ అరాచకాలు సీనియర్ మంత్రి బొత్స సత్యానారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న విజయనగరం జిల్లాకూ విస్తరించాయి. ఇటీవల శంకుస్థాపన జరుపుకొన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కాంపౌండ్ వాల్ నిర్మాణం కాంట్రాక్టుకు వీరే కొట్టేసినట్లు తెలిసింది. విస్సన్న పేట భూములు, ఆర్ ఇ సీ ఎస్ లో ఉద్యోగ నియామకాలు, అనకాపల్లి క్వారీల నుంచి వసూళ్ల వంటి వాటితో అమర్ ఐదు వందల కోట్లను దాటిపోయారనే సమాచారం వుండడంతోనే ఆయనకు ముఖ్యమంత్రి టికెట్ ఆపారని తెలిసింది.టికెట్ అపడం కాదు అమర్ పై ఆయన గ్యాంగ్ వసూళ్లు, బెదిరింపులు, కాంట్రాక్టులపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం . ఆర్ ఇ సీ ఎస్ లో , విస్సన్నపేటలో 600 ఎకరాలలో అమర్ వసూళ్లు బహిరంగమైనా ఆయనపై చర్యలు తీసుకోకపోవడం దారుణం.అమర్ విశాఖ వైసీపీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడున్న పోరాట పటిమ ఇప్పుడెందుకు కొరవడిరదని, రైల్వే జోన్ స్థలం కేటాయింపు విషయంలోనూ అధికార పార్టీ, జిల్లా యంత్రాంగం బుకాయిస్తోందన్నారు. జనసేన-టీడీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే విశాఖకు రైల్వే జోన్‌ను తెస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అమర్ మహానటుడు అని సాక్ష్యాత్తూ సీఎం జగన్‌నే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసే స్థాయికి ఎదిగిపోయారని ఎద్దేవా చేశారు. ఆయన నిజమైన కాపునేతే అయితే అనకాపల్లి సీటు ఎందుకు దక్కలేదో జవాబు చెప్పాలి.

**ఒక్క కొత్త పరిశ్రమన్కెనా తెచ్చారా**

వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉన్న పరిశ్రమలు తరలిపోయి, ప్రోత్సాహం కొరవడి మంత్రి అమర్ ఒక్క కొత్త పరిశ్రమన్కెనా తేలేకపోయారని మూర్తి యాదవ్ మండిపడ్డారు. దేశంలో ఐటీ వృద్ధి 9.2శాతానికి ఎగబాకిందని, పొరుగు రాష్ట్రం తెలంగాణాలో 31శాతానికి వృద్ధి చెందితే ఏపీలో కేవలం 0.14శాతమే ఉందని మండిపడ్డారు. వందలాది పరిశ్రమలు మూత పడ్డాయని, పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, 400 మంది సిబ్బంది ఉన్న ఐబీఎం సంస్థను సాగనంపారని, 3500మంది ఉన్న హెచ్ఎస్‌బీసీ వెళ్లిపోయిందని, విస్తరణ పేరిట ఇన్ఫోసిస్ తన కార్యకలాపాలు సాగిస్తే వైసీపీ తన ఖాతాలో వేసేసుకుందని ఎద్దేవా చేశారు. సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు డిజిగ్నేటెడ్ పాలసీని అమలు చేస్తే..వైసీపీ ఇక్కడి కంపెనీలకు విద్యుత్ ప్రోత్సాహం కూడా ఇవ్వడం లేదని, అదానీ డేటా సెంటర్ టీడీపీ ఉన్నప్పుడే చర్చలు జరిపితే అది వైసీపీ తమ గొప్పగా చెప్పుకొంటోందన్నారు. ఫార్మాసిటీ, అచ్చుతాపురం, పాయకరావుపేట, ఏషియన్ పెయింట్స్, అపోలో టైర్స్ వంటి విషయాల్లో వైసీపీ చెబుతున్న తీరు గర్హనీయమన్నారు.ఈ కార్యక్రమం లో ఉత్తరాంధ్ర సమన్వయకర్తలు నాగలక్ష్మి చౌదరి, త్రివేణి, కిరణ్ ప్రసాద్, రూప,బంటు రవి పాల్గొన్నారు

## బెస్ట్ బైయోపిక్ ప్రొడ్యూసర్ అవార్డును అందుకున్న సత్యనారాయణరాజు






పద్మనాభం, ఫిబ్రవరి5,మేజర్ న్యూస్: గత సంవత్సరం విడుదలైన ఒక్కడే వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రంకి సంబందించిన నిర్మాత పాండ్రంగి గ్రామ పంచాయతీ కుర్రపల్లికి చెందిన రాజాసాగి సత్యనారాయణరాజు( కుర్రపల్లిబాబు ) ఆదివారం రాత్రి తిరుపతిలో ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు పురస్కారాల ప్రధానోత్స వాలలో బాగంగా బెస్ట్ బయోపిక్ ప్రొడ్యూసర్ అవార్డును అందుకున్నారు.అయితే అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రలో జరిగిన కొన్ని సంఘటనలను వాస్తవా నికి దగ్గరగా ఉండే విధంగా తెరకెక్కించిన ఒక్కడే వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రం సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుందని సత్యనారాయణరాజు అన్నారు.దీంతో ఈ చిత్రానికి తమకు ఈ బెస్ట్ బయోపిక్ ప్రొడ్యూసర్ అవార్డును అందుకున్నారని ఆయన చెప్పారు. దీంతో సత్యనారాయణరాజుకు పలువురు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటాను

డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని ఆదివాసీలందరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పాచిపెంట సంతకుమారి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ భవనం వద్ద సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గిరిజనుల హక్కులు, చట్టాలపై తనకు అవగాహన ఉందని ,వాటిని కాపాడు కోవడానికి, సమర్థవంతంగా అమలు జరిగే విధంగా ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని అందరిని కలుపుకునే పార్టీ అని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఉండాలన్న, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకొస్తేనే అది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతంలో ప్రత్యేక గిరిజన డిఎస్సి భర్తీ చేయాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని గతంలో నేను పోరాటం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి కూ డా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సమస్యలతో పాటు ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వాలంటీర్లను నియమించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం అమలు చేయాలని, గిరిజన ప్రాంతంలో మైనింగ్ తవ్వకాలు నిలుపుదల చేసి, గ్రామాల్లో రహదారులు, తాగునీరు, నిరుద్యోగ పొందుపరచాలని అధిష్టాన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంత సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని, గిరిజన హక్కులు ,చట్టాల కోసం ఢిల్లీ నుంచి గల్లీ వరకు పోరాటం సాగించే దమ్ము ధైర్యం నాకు ఉందని వచ్చే ఎన్నికల్లో గిరిజనులు, గిరిజన మేధావులు, ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సిహెచ్ సాయి బాబా, సోమేశ్వరావు, పి చిన్నస్వామి, జగన్నాథం, మితుల, జగన్నాథం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి తో కూడితే రాజకీయ సమాధి తప్పదు

విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి5(మేజర్ న్యూస్): బిజెపితో కూడిన ఏ పార్టీకైనా రాజకీయ సమాధి తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య అన్నారు. దేశాన్ని అధోగతిపాలు చేసిన బిజెపితో కలిసి వెళ్లే ఏ పార్టీనైనా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. విజయనగరం సిపిఐ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో అమర్ భవన్ లో మాట్లాడుతు మోదీ దేశాన్ని ఆమ్మకానికి పెట్టారనీ,కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రానికిచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. బిజెపి నేత అద్వానీ కి భారతరత్న ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు.1954 నుంచి భారత రత్న ఇస్తున్నారనీ,70 ఏళ్ల 50 మందికి పురస్కారం అందజేయడం జరిగిందనీ చెప్పారు.శాస్త్ర, సాంకేతిక, విద్య, క్రీడా తదితర రంగాలలో విశేష కృషి చేసినవారికి పురస్కారాలు అందించే సంప్రదాయం వుందనీ, మోదీ మాత్రం రథయాత్ర చేపట్టి మతాల మధ్య చిచ్చుపెట్టిన ఎల్ కె అద్వానీ కి భారతరత్న ప్రకటించారనీ, దీనిని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందనీ,ప్రజల్లో కూడా ఇదే విధమైన అభిప్రాయం వుందన్నారు.బాబ్రీ కేసులో ముద్దాయి అయిన అద్వానీకి పురస్కారం విచ్చిన్నానికి లైసెన్స్ ఇవ్వడమేనని ఈశ్వరయ్య కు పురస్కారం ప్రకటిస్తే వ్యతిరేకించామనీ, అదే ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం నుంచి వచ్చిన అటల్ బిహారివాజ్ పేయ్ కు పురస్కారం ప్రకటించినప్పుడు అభ్యంతరం తెలపలేదని గుర్తు చేశారు.వాజ్ పేయ్ మతంతో సంబంధం లేకుండా పరిపాలనందించే ప్రయత్నం చేశారన్నారు. అద్వానీ కి పురస్కారం ప్రకటించడం వెనుక రాజకీయ, మత ప్రయోజనాలున్నాయన్నారు. అద్వానీ కి పురస్కారం ప్రకటించి మోదీ దానికున్న ప్రతిష్ట గౌరవం తగ్గించారన్నారు.

# డ్వాక్రా మహిళలకు జగనన్న 4వ విడత ఆసరా

## విడివికె ఉత్పత్తులతో మెరుగైన జీవనోపాధి



పాడేరు, ఫిబ్రవరి 5,మేజర్ న్యూస్ :షన్ ధన్ వికాస కేంద్రాలతో గిరిజన మహిళలకు జీవనోపాదులు మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక జిసిసి కార్యాలయం ఎదురుగా విస్తర్ల తయారీ విడివికె ను ఐటిడి ఏ పిఓ వి.అభిషేక్,డి.ఆర్.డి. ఏ ,పి.డి. వి. మురళి తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడివికె ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విడివికె ఏర్పాటుతో 20 గిరిజన కుటుంబాలకు ఉపాధి మెరుగుపడుతుందన్నారు. విడివికెలకు అడ్డాకుల సేకరణ, చెల్లింపులపై అడిగి తెలుసుకున్నారు. వన్ ధన వికాస కేంద్రాలను సక్రమంగా నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, పాడేరు వి.డి. వి.కె. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న హుకుంపేట నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపు**

పాడేరు:ఫిబ్రవరి 5,మేజర్ న్యూస్ :ఈ నెల 7న హుకుంపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా లోని అత్యవసర పరిస్థితి లో గిరిజన ప్రజలు గర్భిణీలు రక్తపు నిలువలు లేక ఇబ్బంది పడుతున్నారని రక్తదానానికి ముందుకు రావాలనిపించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హుకుంపేట మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరానికి దాతలు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రాణాపాయ పరిస్థితులలో ఉన్న వారికీ ప్రాణదాతలు కావాలని కోరారు . యువతీ యువకులు సమాజసేవ దృక్పథం ఉన్నవారు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## మండలంలో 1892 గ్రూపులకు 13.92 కోట్లు విడుదల.

**- అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు**

అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని మార్టూరు గ్రామంలో ఎంపిపి సూరిబాబుఅధ్యక్షతన సోమవారం అనకాపల్లి మండల వైయస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా అనకాపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైస్ జెడ్పి చైర్ పర్సన్ బిశెట్టి వరాహ సత్యవతమ్మ, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, జిల్లా వైఎస్ఆర్సిపి యువజన నాయకులు మలసాల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు మాట్లాడుతూ జగనన్న పాదయాత్ర సమయంలో డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు నవంబర్ 2019 నాటికి ఉన్న డ్వాక్రా అప్పును నాలుగు విడతల్లో



మాఫీ చేస్తానని జగనన్న మాట ఇచ్చారని అన్నారు. మూడు విడతలుగా ఇప్పటికే ఇవ్వడం జరిగిందని నాల్గవ విడతగా నేడు వైఎస్సార్ ఆసరా విడుదల చేస్తున్నారని అన్నారు.అనకాపల్లి మండలం పరిధిలోని 1892 గ్రూపులకు 13.92 కోట్లు విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్టీ అధ్యక్షులు



పెద్దశెట్టి గోవింద్, కసింకోట మండలం ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, మార్టూరు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సభకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

దేవరాపల్లి, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్ ) : కె.కోటపాడు మండలం గొందుపాలెంలో సోమవారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సభకు దేవరాపల్లి మండలంలోని 27 పంచాయతీల నుంచి టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని కాశీపురం, చిననందిపల్లి, పెదనందిపల్లి, నాగయ్యపేట గరిశింగి, తెనుగుపూడి, వేచలం, మామిడిపల్లి, తామరబ్బా, చింతలపూడి, వాలాబు, ములకలాపల్లి బోయిలకింతాడ, మారేపల్లి, కలిగొట్ల, కొత్తపెంట, దేవరాపల్లి, ఎం.అలమండ, ఎన్.గజపతినగరం మొదలగు గ్రామాల నుంచి మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, కార్యదర్శి శెరఖాన సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు పోతల పాత్రునాయుడు, కర్రి నాయుడు, కాశీ పురం సర్పంచ్ ఆదిరెడ్డి



వరలక్ష్మి, నాయుడుపేట సర్పంచ్ కర్రి పుష్ప, పోడెల సత్యనారాయణ, బందారు రామారావు, తమదాన ప్రసాదరావు, గొర్లి దేముళ్ళు, గుల్లిపల్లి అర్జున, దోగ్గ నాయుడు, తదితర పార్టీ నేతల ఆధ్వర్యంలో ఈ సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి అవగహన కార్యక్రమం



పరవాడ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్మండలంలో గల భరణికం శి వారు బాపడుపాలెం ప్రాథమిక పాఠశాల లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి మండల వైద్య శాఖ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం .ఎస్ .ఎస్ .సాయి రాం ఆధ్వర్యములో విద్యార్థులకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1 నుండి 19 సంలోపు పిల్లలు, కిశోర బాలలకు అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్ర అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఫిబ్రవరి 9, 2024 తేదీ లో ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు.ఈ సదస్సులో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షణ అధికారి ఎం.ఎస్.సతీష్ ,ఎ .యెన్ ఎం .పి .లోవకుమారి ,వై .వరలక్ష్మి భరణికం పంచాయతీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ,పాటశాల ప్రధానోపాధ్యాయిని టి .రాజశ్రీ ,ఉపాధ్యాయుడు కె .గంగాధర్ పాల్గొన్నారు .

## బాలికలను చదివించి 18సం.లు నిండాకే పెళ్లి చేయాలి

**-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి**



అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :బాలికలను, బాలురులతో సమానంగా చదివించి వారికి 18సం.లు పెళ్లి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయన బాల్యవివాహాల నిషేధం,బేటి పడావో బేటి బచావో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల సంరక్షణకు విద్యాభివృద్ధికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు. ఎక్కడైనా పాలు వివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ విషయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆడపిల్లల విషయంలో సమాజం దృక్పథాన్ని మార్చే విధంగా పోస్టర్ల ద్వారా అందరికీ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు నిర్వహించిన వారికి వారిని ప్రోత్సహించిన వారికి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈవిషయమై జిల్లాలోని పాఠశాలలు కేజీబీవీ లలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డిఆర్ఓ బి దయానిధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట మహా లక్ష్మమ్మ, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.హేమంత్, డ్వామా పిడి ఈ.సందీప్, డిఆర్ డిఎ పి.డి. శచీదేవి పాల్గొన్నారు.

## కోటపాడు తరలివెళ్లిన పరవాడ టీడీపీ నాయకులు



పరవాడ ,ఫిబ్రవరి 5 ,మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రా కదలి రా సమావేశం నిర్వహించే కె కోటపాడుకు మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తి ఆధ్వర్యం లో పరవాడ మండలం లో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం తరలి వెళ్లారు. మాజీ మంత్రి బండారు వెంట తెలుగుదేశం నాయకులు మాజీ మండల అధ్యక్షులు మాసవరపు అప్పల నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, అది సర్పంచ్ బొండా తాతారావు , పాడు చీపురుపల్లి వైస్ సర్పంచ్ కుంద్రపు శ్రీను , నాయకులు జాజుల చిన్నా రావు, పులిమంతుల అప్పలరాజు, చుక్క తాతారావు, పాతరపల్లి రమణ, మరిస యర్రయ్య నాయుడు, పేది శెట్టి సత్యారావు, చుక్క వెంకటరావు, గుండా వెంకటేష్, అల్లు రమణ, సమ్మెంగ సోమేష్, రాఖీ తదితరులతో పాటు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తర్లవాడ అడగా మిన్నవారిపాలెం టీము, ఫైనల్ గెలుపు



ఆనందపురం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ మండలంలోని తర్లపాడు గ్రామం మజ్జి అప్పారావు జ్ఞాపకార్థంగా ఎం.వి.ఆర్ బ్రదర్స్ అండ్ సన్స్ మరియు%ఎజూజూ% డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక మజ్జ శారదా ప్రియాంక ఆధ్వర్యంలో జనవరి 24న తర్లవాడ గ్రామంలో వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ టోర్నమెంట్లో మొత్తం 44 టీంలు పాల్గొనగా ఈ టీముల్లోఈ గిడిజాల కోరాడ పోటీ పడగా గిడిజాల 57 రనులకు కోరాడ ఏడు ఓవర్ లో టార్గెట్ ను పూర్తి చేశారు , ఫైనల్లో మిన్నవారిపాలెం తర్లవాడ అడగా మిన్నవారిపాలెం టీము, ఫైనల్గా గెలుపొందినది, గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 25000 రెండవ 15000 ఈనెలఈ నెల 9న ఎంపీపీ డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేస్తారు రని తెలియజేశారు

## జిల్లా ఎస్పీ 'స్పందన' కార్యక్రమానికి 34 ఫిర్యాదులు

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.**

అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు స్పందన కార్యక్రమానికి 34 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. వాటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు దారులు తమ సమస్యలను స్వేచ్ఛగా విన్నవించుకోగా, సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు అదనపు ఎస్పీ పి.సత్యనారాయణ రావు, ఎస్సై కె.సావిత్రి పాల్గొన్నారు.




## అనకాపల్లి నూతన తహశీల్దార్‌గా కోరాడ శ్రీనివాసరావు



అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్: అనకాపల్లి మండల నూతన తహశీల్దార్ గా కోరాడ శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. విజయనగరం జిల్లా కొత్తపేట ప్రాంతానికి చెందిన ఆయన విజయనగరం టౌన్ పరిధిలో తహశీల్దార్ గా పని చేసి ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై అనకాపల్లి వచ్చారు. అలాగే ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన పీవీఎల్ఎన్ గంగాధర్ అనకాపల్లి అర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారిగా బదిలీ అయ్యారు.

## భీమిలి పండిట్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ కి ఎల్ఐపి జిల్లా టీమ్ విజిట్



భీమునిపట్నం, ఫిబ్రవరి 05, మేజర్ న్యూస్ : పండిట్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్, భీమునిపట్నం ఎల్ఐపి జిల్లా విజిట్ చేయడం జరిగింది. టీమ్ అధ్యక్షులుగా ఉన్న ఎల్. సుధాకర్ జి.. రవి కుమార్ ఇన్స్ట్రక్షన్ చేయడం జరిగింది .ఆరవ తరగతి సామాన్య శాస్త్రం పాఠం శ్రీమతి లక్ష్మణ కుమా%శీ%మ్యాగ్నెటిక్స్ అనే అంశంపై ప్రాక్టీస్ పీరియడ్ చెప్పడం జరిగింది. ఆ పాఠాన్ని రవి కుమార్ మరియు డైట్ ప్రిన్సిపల్ ఎల్ . సుధాకర్ అబ్జర్వ్ చేసి విద్యార్థులను ఆ పాఠంపై క్వశ్చన్స్ అడిగి ఎంతవరకు అర్థమైందో తెలుసుకోవడం జరిగింది పాఠశాల పనితీరును మరియు మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది. స్కూల్ రికార్డ్స్ వెరిఫై , పాఠశాల పనితీరు మరియు సిబ్బంది పనితీరు బాగుందని హెచ్ఎం మరియు ఉపాధ్యాయ సిబ్బందిని ప్రశంసించడం జరిగింది.

## ఓట్ ఫర్ ఓపి ఎస్ పోస్టర్ ఆవిష్కరణ



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్:- మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యన ఓట్ ఫర్ ఓపీఎస్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి మహేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి ప్రభుత్వం నిరంకుశంగా మోసపూరితంగా వ్యవహరిస్తుందని, గత ఎలక్షన్ లో వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని దాని పేరున జిపిఎస్ తీసుకొచ్చి తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు మోసం చేసిన సిపి వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఇప్పటివరకు ప్రధాన పార్టీలు తమ మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని ఎవరు కూడా హామీ ఇవ్వడం లేదన్నారు. సిపిఎస్ రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బాలకృష్ణ మాట్లాడుతూ చిన్న రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేస్తున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ లో అది ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. ఓట్ ఫర్ ఓపిఎస్ నినాదాన్ని బలంగా తీసుకువెళ్తామని, ప్రతి ఉద్యోగికి తెలిసేలా ఈ నినాదాన్ని ముందుకు తీసుకువెళ్ళి ఈనెల 6 నుంచి పోస్ట్ కార్డు క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. ప్రధాన పార్టీ నాయకులకు సిపిఎస్ రద్దు అంశం చేరేలా ఉద్యమాన్ని బలంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, మండల అధ్యక్షుడు కే రాజారావు, కోశాధికారి ఎం మోహన్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శులు మేఘనాథ్, రాము ,సుధాకర్, నాని బాబు, సీతారాం, రామారావు, రాంబాబు, ఉపాధ్యాయులు మహేశ్వరి, వసంత కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జర్నలిస్టులకు ఉచిత మెడికల్ టెస్టులు నిర్వహించండి

**ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీకి సహకరించండి.**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జునకు జర్నలిస్టు సంఘాలు వినతి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 5 మేజర్న్యూస్: జర్నలిస్టులకు గతసారి మాదిరిగానే ఉచితంగా మెడికల్ టెస్టులు నిర్వహించాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ .మల్లికార్జునకు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు.2023 తొలి జాబితాలో ప్రెస్ అక్రిడేషన్లు పొందిన వారు మాత్రమే గత సారి డాల్ఫిన్ డయాగ్నిసిస్ సెంటర్ లో నిర్వహించిన ఉచిత మెడికల్ టెస్టులు చేయించుకోగలిగారని ఆయన దృష్టికి తెచ్చారు. మలి విడత అక్రిడేషన్లు జారీలో కొంత జాప్యం వల్ల మిగిలినవారు చేయించుకోలేకపోయారని ఆయనకు చెప్పారు. జర్నలిస్టులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారు కాబట్టి వారికి టెస్టులు అవసరాన్ని కలెక్టర్ తెలిపారు. గతంలో మాదిరిగానే మెడికల్ టెస్టులు చేయడానికి సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ డాల్ఫిన్ డయాగ్నసిస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.సురేష్ తో ఫోన్ లో మాట్లాడారు. ఆయన సానుకూలత వ్యక్తం చేశారు. దీంతో త్వరలోనే మిగిలిన జర్నలిస్టులకు మెడికల్ టెస్టులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు .అదే విధంగా జర్నలిస్టుల పిల్లలకు గతంలో ప్రైవేట్ స్కూళ్లలో 50శాతం ఫీజు రాయితీ కల్పించేవారని ఈ ఏడాది కొన్ని పాఠశాలల యాజమాన్యాలు స్పందించడం లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఎవరెవరికి ఫీజు రాయితీ అవసరమో వారి వివరాలతో కూడిన జాబితాను రెండు రోజుల్లో తనకు అందజేయాలని తెలిపారు. యాజమాన్యాలతో మాట్లాడి 50శాతం ఫీజు రాయితీ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ ఎన్ ఏ) అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె చంద్రమోహన్ , జాప్ ప్రధాన కార్యదర్శి కీర్తనరావు, ఎల్ ఎన్ ఏ ప్రతినిధులు బి ఏ నాయుడు, ఎం, శ్రీహరి, కె . సంతోష్ కుమార్, ఇస్మానియల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సహకారం అందిస్తున్న కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## 33 టన్నుల చెర్రీ కాఫీ విక్రయం



పాడేరు: ఫిబ్రవరి 5,మేజర్న్యూస్ :చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్, మాక్స్ సంస్థ సేకరించిన 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో వి. అభిషేక్ తో కలిసి వేలం ద్వారా విక్రయించారు. ముందుగా ప్రకటించిన మేరకు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో 150 మెట్రిక్ టన్నుల పార్చిమెంట్ కాఫీ నిల్వలకు, 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలకు సోమ వారం వేలం నిర్వహించారు. 33 మెట్రిక్ టన్నుల చెర్రీ కాఫీ నిల్వలను పాడేరు పట్టణానికి చెందిన మోదమాంబ ట్రేడర్స్ సయ్యపు రెడ్డి శ్రీనివాస్ కిలో చెర్రీని రూ.140లకు కొనుగోలు చేయడానికి వేలంలో ముందుకు రావడంతో ఆయనకు విక్రయించడానికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. పార్చిమెంట్ కాఫీ కిలో, రూ.200లు వరకు వేలంలో ధర పలికింది. రూ.305 లకు తక్కువకు విక్రయించేది లేదని పార్చిమెంట్ కాఫీ విక్రయాలను నిలుపుదల చేసారు. కాఫీని



విక్రదించగా వచ్చిన లాభాలను కాఫీ రైతులకు బోనస్ గా చెల్లించవలసి ఉందని మంచి ధర వచ్చే వరకు వేసి ఉంటామని స్పష్టం చేసారుఈ కార్యక్రమంలో కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, కాఫీ బోర్డు డి. డి. రమేష్, ఎకో పల్పింగ్ యూనిట్ అకౌంటెంట్ సత్యనారాయణ, బెంగుళూరుకు చెందిన పలువురు ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు సభకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

దేవరాపల్లి, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్ ) : కె.కోటపాడు మండలం గొందుపాలెంలో సోమవారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సభకు దేవరాపల్లి మండలంలోని 27 పంచాయతీల నుంచి టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని కాశీపురం, చిననందిపల్లి, పెదనందిపల్లి, నాగయ్యపేట గరిశింగి, తెనుగుపూడి, వేచలం, మామిడిపల్లి, తామరబ్బా, చింతలపూడి, వాలాబు, ములకలాపల్లి బోయిలకింతాడ, మారేపల్లి, కలిగొట్ల, కొత్తపెంట, దేవరాపల్లి, ఎం.అలమండ, ఎన్.గజపతినగరం మొదలగు గ్రామాల నుంచి మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, కార్యదర్శి శెరఖాన సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు పోతల పాత్రునాయుడు, కర్రి నాయుడు, కాశీ పురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, నాయుడుపేట సర్పంచ్ కర్రి పుష్ప, పోడెల సత్యనారాయణ, బందారు రామారావు, తమదాన ప్రసాదరావు, గొర్లి దేముళ్ళు, గుల్లిపల్లి అర్జున, దోగ్గ నాయుడు, తదితర పార్టీ నేతల ఆధ్వర్యంలో ఈ సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

# యువత భవిష్యత్కి బాబు గ్యారెంటీ

## సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ

**సారవకోట, జనవరి 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం రాష్ట్రంలో యువత భవిష్యత్తుకు చంద్రబాబే గ్యారంటీ అని సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటర మణ అన్నారు. నరసన్నపేట టిడిపి ఇంచార్జి మాజీ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు క్లస్టర్ 6 అనుపురం యూనిట్ పరిధిలో వాండ్రాయి బూత్ పరిధిలో రంగాపురం గ్రామంలో నిర్వహించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసపీ అధికారంలోకి వచ్చిన నాటి రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి, కక్ష రాజకీయాలు, వేధింపులు, ఉద్యోగాల పేరుతో వలంటీర్లను వంచించడం తప్ప చేసిందేమీ లేదన్నారు. జగన్‌రెడ్డిని గద్దె దించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తే యువత భవిష్యత్కు గ్యారెంటీ దొరుకుతుందని భరోసా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని, కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకో వాలన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి తాడేల భీమారావు, టిడిపి నాయ కులు ఇస్సే నాగరాజు, చెంచాల చంద్రమౌళి, రఘుతు.రాము సూర్యనారాయణ పాల్గొన్నారు.

# గొండు శంకర్ ఆధ్వర్యంలో వైసిపి నుండి టిడిపిలోకి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నియోజకవర్గం గార మండలం శ్రీకూర్మం పంచాయితి కి చెందిన వైస్సార్సీపీ 15 కుటుంబాలు శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపి యువ నాయకులు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్ప ంచుల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ సమక్షాన మాజీ పీహెచ్సి అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకర్ రావు శ్రీకూర్మం టీడీపీ ఇంచార్జీ వి ఎస్ గిరి అధ్వర్యంలో టీడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో వార్డు మెంబెర్ వనూము అసిరీనాయుడు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బడగల వెంకట అప్పారావు, శాలిహుండం సర్పంచ్ కొక్యాన అదినారాయణ, మాజీ ఎంపి టిసి మైలపల్లి అప్పారావు, భూశీ రమేష్, యల్లా నాగరాజు, రవి పాల్గొన్నారు.

# జగన్ అరాచక పాలనను తరిమికొట్టాలి

**పలాస, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** వజ్రపుకొత్తూరు మండలం టిడిపి కార్యాలయం ఆవరణలో పల్లే పల్లెకు పోదాం తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, కార్యకర్తలుతో సమావేశం ఏర్పాటు చేసి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నో అఘాయిత్యాలు జరిగాయని, ప్రజా వ్యతిరేకత మొదలయ్యిందని, ఇక ఆయన పనైపోయిందని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకో రెండు నెలల్లో వైసీపీఇంటికెళ్లిపోవడం ఖాయమన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. సామాన్యుడి బతుకును దుర్భరంగా చేసేశారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ప్రస్తుత అరాచక ప్రభుత్వా న్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. జగన్మో హన్ రెడ్డి పాలనలోజరుగుతున్న అఘాయిత్యాలు, దోపిడీ, దౌర్జన్యాల పై ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాల ని, గౌతు శిరీషను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండ ల అధ్యక్షులు సూరాడ మోహనరావు, పార్లమెంట్ ఉపాధ్యక్షు లు పోతన పల్లి సాంబమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షులు కుత్తుం కృష్ణారావు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు బుల్లోజి శశిభూషణ్ ఉపాధ్యక్షులు అరసవల్లి ఉమామ హేశ్వరరావు,



కార్యక్రమంలో కోనేరు ఆదినారాయణ, దాసరి జే జే రావు, యూని ట్ ఇంఛార్జి మరడ దుర్యోధన,బాలకృష్ణ,రెళ్ళ దానయ్య,కుంది దుర్గారావు, రాపాక శాంతమూర్తి, కృష్ణారావు, పాపారావు, మోహన్, అప్పారావు, హేమ సుందర్, శ్రీను, అప్పారావు, గోపాల్, ఈశ్వరరావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ గోడ ప్రతి ఆవిష్కరణ

**- నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం**
**- జిల్లా కలెక్టర్ మనజీర్ జీలాని సమూన్**




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నులిపురుగుల నివారణ గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కింద ఈ నెల 9వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డివార్మింగ్ డే ) చిన్నారులలో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9వ తేదీన నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణ (అల్బెండజోల్ ) మాత్రను తప్పక వేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.

17 సూర్య శ్రీకాకుళం

# బద్రిలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



**నరసన్నపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం బద్రి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ వైసిపి మోసపూరిత వాగ్దానాలతో మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి పరిపాలనను ప్రజలందరూ ముక్త కంఠంతో తిరస్కరించాలని, యువత భవిష్యత్తు నాశనం అయిందని, ఉపాధి ఉద్యోగ కల్పనలో తీవ్ర నష్టం జరిగిందని, జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని, రాష్ట్ర 30 ఏళ్లు వెనక పోయిందని అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిన ఈ పరిపాలన ముక్తకంఠంతో తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రానికి అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయకత్వము ఎంతో అవసరమని వివరిస్తూ తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో అంశాలను కరపత్రాల రూపంలో పంపిణీ నిర్వహించి, రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు అవసరమని తెలుగుదేశానికి మద్దతు ఇవ్వాలనిప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల తెలుగుదేశం నాయకులు, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# వెంకన్నా చౌదరిపై చేసిన ఆరోపణలు రుజువు చేయగలరా..?

**పలాస, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి గౌతు శివాజీ అల్లుడు వెంకన్న చౌదరి పై ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడం బాగులేదని, చేసిన ఆరోపణలు పై వైసీపీ నాయకులు రుజువు చేస్తే తాను రాజకీయ సన్యాసం స్వీకరిస్తానని మాజీ పిసిఎంఎ అధ్యక్షుడు, మాజీ ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు సవాళ్ళు విసిరారు. పలాసలో సోమవారం వైశ్య సంఘం నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీడి పప్పు వ్యాపారుల నుంచి గతంలో అల్లుడు టాక్స్ పేరుతో వసూలు చేస్తారని ఆరోపించడంలో వాస్తవం లేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా వ్యాపారులకు అండగా ఉండి ఎన్నో రకాలుగా అప్పటి ఎర్రన్నాయుడు, అచ్చెన్నాయుడు, గౌతు శివాజీ, గౌతు శిరీష సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారులు బయటకు మాట్లాడేందుకు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కరోనా సమయంలో వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నా తరుణంలో కెటి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దుకాణాలు కూల్చివేయడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, నేటికి కెటి రోడ్డు పనులు పూర్తి చేయకపోగా కూల్చిన దుకాణాలకు ఇస్తామని చెప్పిన టిడిఎస్ ఎందుకు ఇంత వరకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మంత్రి సీదిరి అప్పలరాజు వద్ద మెప్పు కోసం కొంత మంది వైశ్య వైసీపీ నాయకులు వెంకన్న చౌదరి పై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైశ్య కులాలు మద్య చిచ్చులు పెట్టడం తగదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారులు, ఆస్తులు పై దాడులు జరుగుతున్న వైసీపీ వైశ్య నాయకులు ఎందుకు పెదవి విప్పడం లేదని ప్రశ్నించారు. ప్రతీ సమావేశంలో



రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు తాను పేదవాడిని చెబుతుంటారు రాజా లాడ్జి మీ కుటుంబ సభ్యులకు ఏలా వచ్చిందని ప్రశ్నించారు. సమావేశంలో టిడిపి వాణిజ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాసనపురి మురళీ కృష్ణ, టిడిపి జిల్లా వాణిజ్య విభాగం నాయకులు టంకాల రవి శంకర్ గుప్తా, మాజీ కౌన్సిలర్ మోహనరావు, తంగుడు హరశంకర్, మాజీ కౌన్సిలర్ శాసనపురి మోహనరావు ,పెంట క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో ఐఐటి అవగాహన సదస్సు

**నిపుణులచే విద్యార్థుల సందేహాలు నివృతి**



**నరసన్నపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని మారుతీ నగర్ రెండవ వీధిలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో విద్యార్థులకు, విద్యార్థులు తల్లిదండ్రులకు ఐఐటిపై అవగాహన సదస్సును సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సదస్సులో నిపుణులైన బి బి వి ఫణి కుమార్ ఎంఎస్సీ ఫిజిక్స్, ఐఐటి జేఈఈ ఫ్యాకల్టీ, దీక్ష జూనియర్ కాలేజ్ ఎన్ఏడి వైజాగ్, ఫిజియో మెట్రిక్ స్పెషలిస్ట్ హెచ్ ఆర్, అకడమిక్ కన్సల్టెంట్ ప్రకాష్ సూర్య, (ఎంబీఏ ) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐఐటి అవగాహన కల్పించారు. విద్యార్థికి ఐఐటి ఆవశ్యకతను వివరించి, ఐఐటి సబ్జెక్టు పై భయాందోళన విడిచిపెట్టి ప్రత్యేక తర్ఫీదు పొందాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఐఐటి పై ఉన్న అనుమానాలు నివృత్తి చేస్తూ, సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల యాజమాన్యం పాఠశాల స్థాయిలో విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఐఐటి చదువుపై అవగాహన కల్పించడం, ప్రత్యేక నిపుణుల ద్వారా సందేహాలు నివృత్తి చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకున్న సందేహాలను సబ్జెక్టు పై భయాందోళనను సబ్జెక్ట్ నిపుణుల ద్వారా తెలుసుకొని నూతన ఉత్తేజం పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల యాజమాన్యం బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక సందర్బంగా పరిశీలన

**పర్యాటక శాఖ అధికారి నడిమింటి నారాయణరావు**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** రేపటి పర్యాటకము సందర్భ పరిశీలన ఆమదాలవలస మండలంలో నైరా అగ్రికల్చర్ కాలేజీలో పర్యాటక యువ క్లబ్ విద్యార్థులతో సందర్భ పరిశీలన పర్యాటకం గురించి కేంద్ర ప్రభుత్వము పోటీలను నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ అధికారి నడి మింటి నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటక శాఖ కమిషనర్ ఆదేశాను సారము ఈ పోటీలను వివిధ కళాశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. గ్రీన్ టూరిజం స్కిల్ డిజిటలైజేషన్ డెస్టినేషన్ వీటి పైన ఆన్లైన్లో పోటీలు నిర్వహించారు. భారత దేశం లో విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఎన్జీవోలు కూడా పోటీల్లో పాల్గొన వచ్చును. అగ్రికల్చర్ విద్యార్థులతో గ్రీన్ టూరిజం స్కిల్ టూరి జం ఎంఎస్ఎంఈ, పోటీ నిర్వహించడమైనది. కార్యక్రమంలో వందమందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ కాలేజ్ డీన్ మాట్లాడు తూ 2030 నాటికి అగ్రి టూరిజం గా భారతదేశం ఎంతో అభివృద్ధి చెందుతుం దని కేంద్ర ప్రభుత్వము రూపకల్పన చేసిందన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ కాలేజ్ డీన్ డి శ్రీనివాసరావు, డాక్టర్ చిన్నమ నాయుడు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మె జయప్రదం చేయండి

**-కార్మిక, రైతు, యువజన, విద్యార్థి సంఘాల పిలుపు**

**నరసన్నపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, యువజన, విద్యార్థి సంఘాల వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు డోల శంకర్రావు అన్నారు. స్థానిక రామలక్ష్మణ జంక్షన్ క్రాంతి భవన్లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 20వేల రూపాయలు అమలు చేయాలని, ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించి, 200 రోజులకు పెంచాలని, వేతనం 600 రూపాయలు పెంచి రెండు పూటల పని కల్పించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలని అన్నారు. అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేసి, కడప ఉక్కును నిర్మించాలని విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని, బంజరు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, పోలవరం ప్రాజెక్టు కు నిధులు, నిర్వాసితులకు పూర్తి పునరావాసం, నష్టపరహారం అంది ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టం సవరణలు ఉపసంహరించాలని ,




ఆదివాసులకు హక్కులను కాపాడాలని, ఇన్ పుట్ సబ్సిడీ, పంటల బీమా వెంటనే అమలు చేసి పై డిమాండ్ల సాధనకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస రావు, రైతు సంఘం నాయకులు అయినింటి లోకనాథం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతన అందరికీ అవసరం

**సినీ కథానాయకుడు సుమన్**



**నరసన్నపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని మడపాం గ్రామంలో వంశధార నది గట్టుపై ఉన్న వీరాంజనేయ స్వామి వార్షికోత్సవ సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన ప్రముఖ కథానాయకులు సుమన్ ఆలయ విశిష్టతను తెలుసుకొని, అత్యంత ఎత్తైన ఆంజనేయ విగ్రహాన్ని నెలకొల్పిన ఆల య కమిటీ ప్రతినిధులను ప్రశంసించారు. ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ఆధ్యాత్మికత మానవ మనుగడ సుఖవంతమైన చేస్తుందని దైవారాధనతో మానసిక ప్రశాంతత పరివర్తన కలుగుతాయని ప్రజలందరూ కలిసిమెలిసి జీవించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు తీసుకున్నారు.

# ఆదిత్యుని హుండీ ఆదాయం 35,41,176లు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ప్రత్యక్ష దైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి హుండీలు సోమవారం లెక్కించగా 35 లక్షల 41,176 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో వి హరిసూర్యప్రకాష్ తెలిపారు. శ్రీరామ స్వామి దేవాలయం, రామతీర్థం సహాయ కమిషనర్, కార్యనిర్వాహ నిర్వహణ అధికారి కిషోర్ కుమార్, ఆలయ అనువంశిక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసి రావు, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మల పర్యవేక్షణలో అనివెట్టి మండపంలో శ్రీహరి సేవ వారితో లెక్కింపు కార్యక్రమాన్నినిర్వహించారు. బంగారం 20 గ్రాములు, వెండి కేజీ 600 గ్రాములు విదేశీ మరకతరవై నోటు రూపేనా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 29 లభించాయి.

# పాఠశాల బుద్ధుని విగ్రహానికి ప్రధమ వార్షికోత్సవం



**కొత్తూరు, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు ఉన్నత పాఠశాల ఆవరణలో నెలకొల్పిన గౌతమబుద్ధుని విగ్రహాని కి, 1989-90 సంవత్సరం పదివ తరగతి చదువుకొన్న బ్యాచ్ విద్యార్థులు ప్రధమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాప్రిన్సిపాల్ రవికు మార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు వై గోవిందరావు సమక్షంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ మా ట్లాడుతూ ప్రతివిద్యార్థి గౌతమబుద్ధుని ప్రభోదాలు ఆచరించాల ని, కోపం హింస విధానాడి సన్మార్గం నడిచేందుకు ప్రయత్నించాలని ఆయన విద్యార్థులను కోరారు. హెడ్ మాస్టర్ గోవిందరావు మాట్లాడుతూ బుద్ధుడు మానవ జాతిని అహింస మా ర్గంలో నడవాలని బోధించాడని, అందువల్ల ప్రతిఒక్కరు సన్మార్గం లో నడవడం విద్యార్థి దశనుండే అలవరుచు కొంటె ఉన్నత శిఖరాలకు చేరవచ్చునన్నారు.

# ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విజేతలకు అభినందనలు

**- మరిన్ని పథకాలు సాధించాలి**
**- జిల్లా కలెక్టర్ మనజీర్ జీలాని సమూన్**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి అని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు.సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరలో రజత, కాంస్య పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు సౌమ్య రాణి, మైలపల్లి సత్యం. లిభారత క్రీడా ప్రాధికార సంస్థలి వారు ప్రతిష్టాత్మకంగా చెన్నై నగరం వేదికగా గత నెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో శ్రీకాకుళం క్రీడా ప్రాధికార సంస్థ అధ్వర్యంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు కడపల సౌమ్యరాణి జూడో లో రజతం మరియు మైలపల్లి సత్యం వాలీబాల్ లో కాంస్య పతకాలు సాధించారు, తదుపరి వీరు పతకాలతో జిల్లా కలెక్టర్ వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు, వీరిని జిల్లా కలెక్టర్ గారు అభినందించారు.

# మాములు వస్తే చాలు వారి జోలికి వెళ్లారు

**- సినిమా థియేటర్లో నాణ్యతలేని తినుబండారాలు.**
**- మరుగుదొడ్ల నిర్వహణ, థియేటర్ శుభ్రపరచడం కానరాదు**

**నరసన్నపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సినిమా థియేటర్లు, బేకరీ షాపులు, స్వీట్ స్టాల్సు,బహిరంగ ప్రదేశాల్లో తినుబండారాలు తయారు చేసేవారు. ప్రజల ఆరోగ్యంతో, ప్రాణాలతో చెలగాటమాడుతున్నా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు. పట్టణంలోని సినిమా థియేటర్లో తినుబండారాలు నాణ్యతా ప్రమాణాలు లేకుండా అధిక ధరలకు విక్రయిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని నిలువునా నాశనం చేస్తున్నారు. ఆర్థిక దోపిడి బాహటంగానే జరుగుతుంది. నాణ్యత విషయంలో గానీ ధరల విషయంలో గానీ ఎలా ఉన్నాయో అధికారులు పరిశీలించడం లేదు. అసలు ఫుడ్ ఇన్స్పెక్టర్ మన జిల్లాలో గాని మన పట్టణంలో గాని ఉన్నారా ఉంటే ఈ మధ్యకాలంలో ఎక్కడెక్కడ దాడులు చేశారో ప్రజలకు తెలియజేయాలని ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు.సినిమా హాల్లో ప్రజలకు సరైన సౌకర్యాలు ఉన్నాయా లేవా అనే పర్యవేక్షణ కూడా ఈ మధ్యకాలంలో జిల్లా అధికారులు చూసిన పాపాన పోలేదు.. సినిమా థియేటర్ యాజమాన్యం ఇష్టానుసారంగా వారికి కుదిరినప్పుడు థియేటర్ శుభ్రం చేయిం చడం, టాయిలెట్స్ ను కూడ శుభ్రం చేయించడం లేదు అని ప్రజలు థియేటర్ యజమాన్యానికి తెలియజేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు తెలియజేస్తు న్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన థియేటర్లపై దృష్టి సారించడం లేదని ప్రజలు ముక్త కంఠంతో పోషిస్తున్నారు. థియేటర్ యాజమాన్యాలు ఇచ్చిన మామూళ్లతో అటువైపు వెళ్లడమే మానేశారు.ఇప్పటికైనా అధికారులు మామూళ్ల మత్తులో ఊగకుండా సినిమా థియేటర్ల పై ఆకస్మిక తనిఖీలు చేస్తే అక్కడ ఉన్న వాస్తవ తెలుస్తాయి.

# మండల కేంద్రం కొత్తూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



**కొత్తూరు, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల ప్రధాన కేంద్రం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం లో ఇంటింట ప్రచారం నిర్వహించారు ఐదేళ్ల పాలన వెనుక బడిపోయిన రాష్ట్రం దేశం పార్టీ విజయంతో అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందుతుందని కలమట సాగర్ అన్నారు. ఆరు గ్యారెంటీ లతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధ్యమౌతుందని అన్నారు. దేశం, జనసేన ఉమ్మడి మేని పేస్టో తో యువత కు ఉపాధి రైతులకు మహిళలు ఇచ్చిన హామీలు సాగర్ పార్టీ అనుచరులతో ఇంటింటి ప్రచారం చేశారు. కర పత్రాలు పంపిణీ చేశారు.రచ్చబండ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గెద్దవలస కమలాకరరావు పెద్దిన అమర్నాద్, టి తిరుపతిరావు, దారపు శ్రీను బాబు, నెల్లి అచ్చుతరావు, మాతల గాంధీ, గార భాస్కరరావు, సి హెచ్ లోకేశ్వరారావు, రేగెటి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు వేణుగోపాల్

**బొబ్బిలి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పట్టణం కి చెందిన వైద్యుడు జొన్నాడ ప్రశాంత్ బి.పి.టి, ఎపిపిట వారి శ్రీ శ్రీనివాస ఫిజియోథెరపీ పోలి క్లీనిక్ నూతన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు శంభంగి వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు. ఈ మేరకు సోమవారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళికృష్ణ, వైస్ ఛైర్పర్సన్స్ చెలికాని మురళి,గొలగాని రమాదేవి మరియు జెడ్పీటీసి శంకిలి శాంత కుమారి తదితరులు ఉన్నారు.

# ఆడుదాం - ఆంధ్రను విజయవంతంగా నిర్వహించాలి

## అధికారులతో సమీక్షించిన జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్

## విశాఖ వేదికగా ఫిబ్రవరి 9 నుంచి 13వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు

**విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** ఈ నెల 09 నుంచి 13వ తేదీ వరకు విశాఖపట్టణం వేదికగా జరగనున్న ఆడుదాం - ఆంధ్ర రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని, పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లపై సమన్వయ కమిటీతో సోమవారం సాయంత్రం తన ఛాంబర్లో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి క్రీడాకారుల వస్తున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని, వారందరూ ఉండేందుకు అనువుగా భవనాలను గుర్తించి గదులను సమకూర్చాలని సూచించారు. 7వ తేదీ సాయంత్రం నుంచి వివిధ జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులను రిసీవ్ చేసుకునేందుకు రైల్వే స్టేషన్, బస్ స్టేషన్లలో రిసెప్షన్ కౌంటర్లు పెట్టాలని క్రీడాకారులను వచ్చిన వెంటనే వారికి ఆత్మీయ స్వాగతం పలికడంతో పాటు వారికి వెల్‌కమ్ కిట్లను అందజేయాలని పేర్కొన్నారు. అక్కడే వారికి కేటాయించిన గదుల వివరాలను తెలపాలని, సంబంధిత తాళాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని శాప్, క్రీడా ప్రాధికార సంస్థ అధికారులకు చెప్పారు.

26 జిల్లాల నుంచి 3వేల మంది క్రీడాకారులు

క్రికెట్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్, వాలీబాల్ క్రీడల్లో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల నుంచి సుమారు 3వేల మంది క్రీడాకారులు విచ్చేస్తున్నారని శాప్, క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు వెల్లడించారు. వీరందరికీ విశాఖ



నగరంలో వివిధ చోట్ల బస ఏర్పాటు చేయాలని, ఉదయం అల్పాహారం, రాత్రి భోజనం వారు నివాసం ఉంటే చోట అందించాలని, మధ్యాహ్న భోజనం క్రీడా ప్రాంగణాల వద్ద అందజేయాలని జేసీ స్పష్టం చేశారు. బస ఉండే చోటు నుంచి క్రీడా మైదానాలకు వచ్చేందుకు వీలుగా బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. సమీప జిల్లాల నుంచి వచ్చే వారికి ఏయూలో వసతి కల్పించాలని, బయట ప్రాంతాలను వచ్చే క్రీడాకారులకు సుద్ధగెడ్డ, దబంద టిడ్కో గృహాల్లో వసతి సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. మహిళలకు సుద్ధగెడ్డలో బస ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. క్రీడాకారులతో పాటు మేనేజర్లు, పీడీలు, పీఈటీలు, ఇతర అధికారులు ఉండేందుకు వసతి కల్పించాలని చెప్పారు. క్రీడాకారులకు క్రీడలు జరిగే సమయంలో మధ్యమధ్యలో స్నాక్స్, ఎనర్జీ డ్రింక్స్ అందించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వసతి ఉండే చోట్ల మౌలిక వసతులు కల్పించాలని, తాగునీరు సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్రాండింగ్ కమిటీ ప్రచార బాధ్యతలను సజావుగా నిర్వహించాలని సూచించారు.

రైల్వే క్రీడా మైదానంలో ప్రారంభోత్స వేడుక

స్థానిక రైల్వే మైదానంలో రాష్ట్ర స్థాయి ఆడుదాం - ఆంధ్ర క్రీడాపోటీలు ప్రారంభంకానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జేసీ ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మంత్రులు, శాప్, క్రీడాప్రాధికార సంస్థ ప్రతినిధులు, జిల్లాలోని ఉన్నతాధికారుల సమక్షంలో 9వ తేదీ ఉదయం 10.00 గంటలకు ప్రారంభోత్సవ వేడుక మొదలవుతుందని నిర్వాహకులు వెల్లడించారు. ఒక్కో జిల్లా నుంచి సరాసరి 134 మంది విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. 26 జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులు వేడుకలో భాగస్వామ్యం అవుతారని, ఈ క్రమంలో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం ఉంటుందని జేసీకి వివరించారు. అతిథుల ప్రసంగాల అనంతరం రేల్వే క్రీడా మైదానంలో తొలిరోజు క్రికెట్ పోటీలు అతిథుల చేతుల మీదుగా ప్రారంభకానున్నాయని పేర్కొన్నారు. లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, అందరూ సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర కె. మయూర్ అశోక్ సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, శాప్ డీడీ రమణ, డీఎస్డీవో జూన్ గ్యాలియెట్, డీపీవో సూర్యప్రకాశరావు, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్, టిడ్కో డీఈ ఉమా మహేశ్వరి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఏపీ ముఖ్యమంత్రికి విశాఖ శారదాపీఠం ఆహ్వానం



**విశాఖపట్టణం, జనవరి 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి సోమవారం కలిసారు. ఫిబ్రవరి 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసారు. 19తేదీ వరకు వార్షికోత్సవ వేడుకలు ఉంటాయని, ఆ సమయంలో పీఠానికి వచ్చి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకోవాల్సిందిగా కోరారు. ఉత్సవాలలో భాగంగా మహా రుద్ర సహిత రాజశ్యామల యాగం నిర్వహిస్తున్నామని, యాగంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని సూచించారు. రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని స్వాత్మానందేంద్ర స్వామి సీఎం చేతికి అందించారు.

## వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగిద్దాం

- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్: వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగించడం ద్వారా విశాఖ నగర కాలుష్యాన్ని అరికట్టవచ్చునని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి జివిఎంసికి కాలుష్య రహితమైన బ్యాటరీ కారు లో చేరుకోగా, జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ సైకిల్ పై జివిఎంసి కార్యాలయానికి చేరుకొని వారిరువురు అందరికీ స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ, నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించే నిర్ణయం మేరకు సోమవారం కాలుష్య రహిత వాహ నాలో చేరుకున్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా నగరంలో పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియం త్రణకు జివిఎంసి అనేక అవగాహనపరమైన చర్యలు చేపడుతుందన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలల యాజమాన్యం, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను వ్యవస్థను ఉపయోగించాలని తద్వారా విశాఖ నగరంలో కాలుష్య రహిత నగరం గా తీర్చిదిద్దగలమని వారు తెలుపారు.

## తహశీల్దార్ మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** జనవరి 31వరకు విశాఖ రూరల్ మండలం తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ, బదిలీపై రిలీవ్ అయిన సనపల రమణయ్య మృతి పట్ల జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దార్ రమణయ్య హత్యకు గురికావడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిదన్నారు. దోషులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటిస్తూ రమణయ్య ఆత్మకు శాంతి కలగాలని జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మాయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జివిఎంసి, పోలీస్ శాఖాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తరాంధ్ర సమస్యలు పరిష్కరించండి

### ముఖ్యమంత్రిని కోరిన శివశంకర్



విశాఖపట్నం, ఫిబ్రవరి 5 మేజర్‌న్యూస్: వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఉత్తరాంధ్ర చైతన్య వేదిక కన్వీనర్ ఎస్ ఎస్ శివ శంకర్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కోరారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రిని శివ శంకర్ కలిసి ఉత్తరాంధ్ర సమస్యలపై చర్చించారు. ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేసే సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చెయ్యాలని ,ఉత్తరాంధ్ర అభివృద్ధికి చేపట్టే అంశాలు ఎన్నికల మానిఫెస్టోలో చేర్చాలని కోరారు.

# జగనన్నకు చెబుదాంకు 277 వినతులు

## జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి, అక్కడ అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతిని ఆయన గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జివిఎంసి, పోలీస్ శాఖల అధికారులతో కలిసి అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 277 విజ్ఞప్తులు అందాయి. అందులో జివిఎంసికి 91, రెవిన్యూకి 81, పోలీస్ శాఖకు 23, ఇతర శాఖలకు చెందిన 82 అర్జీలు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై పలు సూచనలను, మార్గదర్శకాలను జిల్లా అధికారులకు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని కోరారు. జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఉందో, అంతే ప్రాధాన్యతను డివిజన్, మండల స్థాయి కార్యక్రమాలకు నివ్వాలని పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో జరిగే జెకెసిలకు జిల్లా స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారంతో పాటు, అర్జీదారు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ, పోలీసు,ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యతోనే మహిళా సాధికారిత సాధ్యం

- భీమిలి కేజీబీవీని సందర్శించిన కేంద్ర అధ్యయన కమిటీ సూచన



**భీమునిపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్ :** మహిళా సాధికారిత, వ్యక్తి వికాశం, సామాజిక అభివృద్ధి విద్యతోనే సాధ్యమని నేషనల్ డిఫెన్స్ కాలేజ్ న్యూ ఢిల్లీ నుండి వచ్చిన 16మంది సీనియర్ లెవెల్ అధికారుల బృందం సూచించింది. భీమిలిలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కేంద్ర బృందం జిల్లా విద్యా శాఖ అధికారిని చంద్రకళతో కలసి పర్యటించి పలు సూచనలు చేసారు. ఇక్కడ అమలవుతున్న పలు విభిన్నమైన కోణాలను అధ్యయనం చేసారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, ఇందన రంగం, ప్రోగ్రా%శీ%లలో జిల్లా మరియు బ్లాక్ స్థాయి అధికారుల పాత్రను పరిశీలించారు. ఉన్నతస్థాయి అధికారులతో పరస్పర అవగాహన వల్ల ఇవన్నీ సాధ్యమని అన్నారు. కేంద్ర బృందం ఆంధ్రప్రదేశ్ లో ఏపీ.హెచ్.ఆర్.డి.ఐ. ద్వారా నిర్వహించబడి సమన్వయం చేయబడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయని కేంద్ర బృందం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు బ్రిగ్ బి.ఎస్.జస్ రోషియా, బ్రిగ్ ఎన్.ఎమ్. బెండ్ జెరి, రత్నేష్ గుప్తా, జాన్సన్, టూర్ కో ఆర్డినేటర్ ప్రతీక్ టాపిలియా, మహమ్మద్ శాలియ్, ఆర్. ఎస్. దద్వాల్, మహమ్మద్ సాయిదీర్ రహమాన్, అక్షయ్ శర్మ, చర్చిల్ మూంగ, నవనీత మనోహర్, ఆర్. గులాటి, సైమన్, మహీంజ్, వినయ్ ప్రతాప్ సింగ్, స్మల్లి ఒషీయాతో పాటు జిల్లా అధికారి అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసరావు, జిసిడిఓ కలీషా బేగం, మండల అధికారి జయప్రద, పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారితో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## వినతుల పరిష్కారంపై ప్రత్యేకశ్రద్ధ చూపాలి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశాలు



విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 05 :(మేజర్ న్యూస్):జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.ఎస్.వి.త్రివినాగ్ లతో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 199 వినతులు అందాయి. రెవిన్యూ శాఖ సమస్యలపై 132, డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 26, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 13, మునిసిపల్ సమస్యలపై 09, జిల్లా పంచాయతీ విభాగానికి 08, గృహనిర్మాణ శాఖకు 07, జిల్లా ఆసుపత్రుల సేవలకు సంబంధించి 03, ఏ.పి.విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 02 వినతులు అందాయి. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు మురళీకృష్ణ, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల తదితరులు పాల్గొన్నారు

## వ్యర్థాల నుండి పచ్చదనం, ఆదాయం, ఆరోగ్యం , అర్థవంతమైన అభివృద్ధి

- విజయవంతంగా ముగిసిన ఆర్ట్ మినియేచర్స్, ఇంటి పంట మేళా



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** వ్యర్థాల నుండి పచ్చదనం, ఆదాయం, ఆరోగ్యం , అర్థవంతమైన అభివృద్ధి సాధించడం కోసం నిర్వహించిన మేళా విజయవంతంగా ముగిసింది. మురళీనగర్ లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ మేళా కు వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, జివిఎంసి అధికారులు, నగరవాసులు హాజరై జయప్రదం చేశారు. రమాదేవి ఏర్పాటు చేసిన మినియేచర్లు పిల్లలకూ, పెద్దలకూ అవగాహన కల్పించేందుకు బాగా ఉపకరించింది. ఎకో వైజాగ్ ను జయప్రదం చేయడానికి నగరం లోని విభిన్న ప్రాంతాల్లో ఇలాంటి ఎగ్జిబిషన్ లు నిర్వహించాలి అని జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కోరారు. వ్యర్థాల నుండి తయారు చేసిన ఇతర కార్యక్రమాలు, నిర్వాహకులునూ భాగస్వామ్యులు చేసి ముందుకు తీసుకు వెళ్లాం అన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ విశ్రాంత మేనేజర్ ఉదయ్ కుమార్ ఆయిల్ పెయింటింగ్స్ సజీవంగా, కళ్ళకు కట్టినట్లు దర్శనమిచ్చాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు అభినందనలు పొందాయిఫంక్షన్ హాల్ మీద సరిత తక్కువ స్థలంలో వెర్టికల్ విధానం లో, మిశ్రమ పద్దతి లో పెంచుతున్న కూరగాయల తోట అమోఘంగా ఉంది. వీక్షించిన నగరవాసులంతా ఇదే విధానంలో వ్యర్థం నుండి ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే కూరగాయలు పండించుకునేందుకు తాము సైతం కృషి చేస్తామన్నారు సోమవారం సాయంత్రం నిర్వహించిన ముగింపు సభలో జివిఎంసి సిఎం ఓ నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ హితంగా జీవించేలా కృషి చేస్తున్న వారందరినీ అభినందించారు. ప్రధానంగా విద్యాశాఖ అధికారులు, జీవిఎంసి సిబ్బంది, అధికారులు ఇటువంటివి వీక్షించాలని కోరారు. ఎకో వైజాగ్ కోసం నిరంతర కృషి చేస్తున్నామని ఈ ఎగ్జిబిషన్ కూడా నగరం అంతటా నిర్వహించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడతాను. విశాఖపట్నాన్ని పచ్చదనం తో కళకళలాడెలా చేసేందుకు మనమంతా కంకణ బద్దులై కృషి చేద్దాం అన్నారు. లఈ కార్యక్రమంలో ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించిన ఉదయ్ కుమార్, మినియేచర్స్ ఎగ్జిబిషన్ నిర్వహించిన రమాదేవి లను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మల్లా సరిత, అరుణ అరవల, కైట్స్ స్కిల్స్ ప్రైవేటు సంస్థ నిర్వాహకులు జ్యోతి నాదెళ్ల, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొని మాట్లాడారు.



## వైఎస్సార్ ఆసరాతోనే మహిళాభివృద్ధి సాధ్యం

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం ఫిబ్రవరి5, మేజర్‌న్యూస్:-** వైయస్సార్ ఆసరా పథకం తోనే మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఎం.వి.పి కాలనీ ఎ.ఎస్.ఆర్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ, తూర్పు నియోకవర్గం కార్పొరేటర్, యు.సి.డి సిబ్బంది తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆనాటి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు నవరత్నాల అమలులో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేదరిక నిర్మూలనకు మహిళ ఆర్థిక అభివృద్ధితోనే సాధ్యమని నమ్మి వైయస్సార్ ఆసరా పథకాన్ని సెప్టెంబర్ 2020 న ప్రారంభించారని తెలిపారు. ఈ పథకం అమల ద్వారా ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తున్న నిరుపేద మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు సహాయపడుతుందన్నారు. 2, 3 జోన్లల పరిధిలో 2760 ఎస్.హెచ్.జి గ్రూపులలో 28103 మంది సభ్యులకు 15.39 కోట్ల రూపాయలు నేడు వైయస్సార్ ఆసరా నాలుగో విడత కింద అందించడం జరిగిందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి మరెన్నో పథకాలు తీసుకువచ్చి మహిళలకు ఆసరాగా నిలిచేందుకు ముందు ఉంటారని తెలిపారు. అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో తూర్పు నియోజక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిలో ముఖ్యంగా పేదరిక నిర్మూలన కొరకు స్వయం సహాయక సంఘ సభ్యులకు వైయస్సార్ ఆసరా కింద 2, 3 జోన్ లలో ఇప్పటి వరకు 4 విడతల మొత్తం 61.00 కోట్ల రూపాయలు అందించారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి పథకాలు అమలు చేసి పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్సీపి నాయకులు, జీవీఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పాపు నాయుడు, జీవీఎంసీ యూసీడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పందన దరఖాస్తు తిరస్కరణకు గల కారణాలు తెలపాలి

-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** స్పందన కార్యక్రమంలో వచ్చిన, దరఖాస్తులలో తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీజీదారునకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగంగా చేయాలన్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్ఓ బి. దయానిధి డిఆర్డిఏ పిడి శచీదేవి స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 380 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

## జగనన్న హౌసింగ్ లో అవకతవకలకు అరికట్టాలి

## నిజ నిర్ధారణ కమిటీ వేసి విచారణ చేయాలి

## - అక్కిరెడ్డిపాలేం సర్పంచ్ సాలాపు శాంతి సూరి అప్పారావు

**అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** మండలంలోని అక్కిరెడ్డిపాలెంలో గల జగనన్న హౌసింగ్ కాలనీ ఇళ్ల పట్టాలలో అవకతవకలను వెలికి తీయాలని, నిరుపేదలకు న్యాయం చేయాలని అక్కిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ సాలపు శాంతి సూరి అప్పారావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి ఫిర్యాదు చేసిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. అక్కిరెడ్డిపాలెం గ్రామంలో జగనన్న హౌసింగ్ స్కీమ్ లో భాగంగా 163 మందికి పైగా ఇళ్ళ పట్టాలు, హౌసింగ్ లోన్లు మంజూరు చేశారని అన్నారు. ఇటీవల 56 మందికి ఐదే గ్రామ రెవెన్యూ అందికారకంగా ఎల్పిసీ లు అధికార పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై తయారు చేశారని వాటిపై గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం జిల్లా కలెక్టరుకు స్పందనలో ఉప సర్పంచ్, బోర్డ్ మెంబర్లు కలిసి ఫిర్యాదు చేశామన్నారు. కలెక్టర్ స్పందిస్తూ దృష్టి సారిస్తామని, విచారణ చేయిస్తామని, అనర్హులకు ఇచ్చిన ఎల్పీసీ లు తొలగిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. స్కూల్ కమిటీ చైర్మన్ వరద వెంకట కృష్ణప్పారావు




మాట్లాడుతూ అక్కిరెడ్డిపాలెం పంచాయతీ తారక రామా కాలనీ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్ అభివృద్ధికి ఇటీవల 4.30 ఎకరాల భూమి కేటాయించారని అన్నారు. నాడు - నేడు పథకంలో భాగంగా అక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కాగా కొంత మంది అధికార పార్టీ నాయకుల అండదండలతో పలువురు సుమారు ఒక ఎకరా వరకు ఆక్రమణలకు పాల్పడుతున్నారని అన్నారు. సర్వే రాళ్ళను సైతం తొలగిస్తున్నారని తహశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా వాపోయారు.

## నూతన తహసిల్దార్ భాధ్యతలు స్వీకరణ



గరుగుబిల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్: మండల తహసిల్దార్ గా కె జయ సోమవారం బాధ్య తలు స్వీకరించారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లాకు చెందిన తహసిల్దార్లకు ఇతర జిల్లాలకు బదిలీలు చేసిన నేపథ్యంలో ఇంతవరకు మండల తహ సిల్దారుగా విధులు నిర్వహిం చిన గేదెల వెంకట జనార్ధన్ సీతానగరం మండల తహసి ల్దారుగా బదిలీపై వెళ్లారు. ఈనేపథ్యంలో విశాఖపట్నం జిల్లాలోని గోపాలపట్నం తహసీల్దారుగా పనిచేస్తున్న కె జయను మండల తహసీ ల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన నూతన తహసిల్దార్ కు మండల డిప్యూటీ తహసిల్దార్ పెళ్లూరి సత్యలక్ష్మి కుమార్, రెవిన్యూ పరిశీలకు మండంగి కృష్ణ ,సీనియర్ సహాయకులు రమేష్ ,జూనియర్ సహాయ కులు గులిపల్లి తేజేశ్వరరావు, గరుగుబిల్లి గ్రామ రెవెన్యూ అధికారి తుమరాడ నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ బసవ సాయిపవన్ లు, పుష్పగు చ్ఛాలు అందజేసి అభినంద నలు తెలియజేశారు. ఈసంద ర్భంగా నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కె జయ మాట్లాడుతూ మండలం లో ప్రజల సమస్యలు పరిష్క రించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

# ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

### మేయరు విజయలక్ష్మి



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్:ప్రజలకు మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా నిరంతరం తాము కృషి చేస్తున్నామని మేయరు విజయలక్ష్మి అన్నారు. ఈరోజు 7,9, 10, 11, 13, 25 డివిజన్ ప్రాంతాలలో సిసి రోడ్లు, కాలువలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఆయా డివిజన్లకు చేరుకున్న ఆమెకు వైసిపి నాయకులు, స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. శంకుస్థాపనల అనంతరం జోనల్ ఇంచార్జ్ బొద్దాన అప్పారావు, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీ నుండి నగరపాలక సంస్థగా రూపాంతరం చెందిన తర్వాత అదే స్థాయిలో ప్రజల అవసరాలకు తగ్గట్లుగా అభివృద్ధి జరుగుతోందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈరోజు 59 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు కనీస అవసరాలు అయిన తాగునీటిని రోజు విడిచి రోజు పంపిణీ చేస్తున్న ఘనత కోలగట్లకే దక్కుతుందన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నారన్నారు. స్థానికంగా కార్పొరేటర్లు ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రధాన జంక్షన్లు అభివృద్ధి చెందడంతో నగరం కొత్త అందాలను సంతరించుకుందని అన్నారు. మరోసారి శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతార నడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం వచ్చిన దరఖాస్తుల తనిఖీ త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదేశాలు



విజయనగరంబ్యూరో, ఫిబ్రవరి 05:(మేజర్ న్యూస్):జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల మంజూరు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే తనిఖీ చేసి వారు అర్హులో కాదో తెల్చుతూ వెంటనే నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లాలోని తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓ లతో పలు ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాలకు తొలి విడతగా 276 మంది జర్నలిస్టుల సమాచారాన్ని మం డలాలకు పంపించామని, ప్రభుత్వ నిబంధనల మేరకు వారు అర్హులా కాదా అనే విషయాన్ని తనిఖీ చేసి అర్హులైన వారికి కేటాయించే నిమిత్తం ఎంత భూమి అవ సరం వుంటుందనే అంచనాలు రూపొందించాలన్నారు. ప్రభుత్వ భూమి అం దుబాటులో వుంటే ప్రభుత్వ భూమిలో కేటాయింపు కోసం ప్రతిపడించాలని, లేని పక్షంలో ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూసేకరణ చేయాల్సి వస్తే భూముల ధర తదితర వివరాలతో నివేదిక పంపించాలని ఆదేశించారు. దీనిని అత్యంత ప్రాధాన్య అం శంగా భావించి ఆయా మండలాల నుంచి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై నివేదికలు త్వరగా పంపించాలని చెప్పారువీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కే కార్తీక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.ఎస్.వి.త్రివినాగ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# 58 లక్షల తో అభివృద్ధి పనులకు శంఖుస్ధాపనలు



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:నగరంలో వివిధ డివిజన్లో 58 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకుస్థాపనలు చేశారు. 26, 27, 32, 34, 37 డివిజన్లలో రోడ్లు కాలువల నిర్మాణాలకు 38వ డివిజన్లో సామాజిక భవనానికి నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు ఇందులో భాగంగా వార్డు పర్యటనలు, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు. శంకుస్థాపన చేయడమే కాకుండా ఆయా పనులు పూర్తి చేసి ప్రారంభించే విధంగా కూడా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు దుప్పాడ సునీత, బాలి పైడిరాజు, తొగురోతు సంధ్యారాణి, రామకృష్ణ, భోగాపురపు లక్ష్మీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు

## నేడు గొట్టివలసలో జగనన్న ఆరోగ్యసురక్ష



గరుగుబిల్లి, ఫిబ్రవరి5, మేజర్ న్యూస్: జగనన్నఆరోగ్యసురక్ష (జెఏఎస్) కార్యక్రమంలో భాగం గా మండల పరిధిలో ని గొట్టివలస గ్రామంలో మంగ ళవారంజగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరమును నిర్వహిం చడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ అన్నా రు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. గొట్టివలసలో నిర్వ హించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబం ధించి ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగి%శీ%దని పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరముకు ప్రత్యేక వైద్య నిపుణులతో పాటు వైద్యా ధికారులు హాజరు కానున్నారని చెప్పారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైయస్ ఆర్ ఆరోగ్య శ్రీ క్రింద రూ.25 లక్షలకు కవరేజీ పెంచిన విషయాన్ని వివరించడం జరు గుతుందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే వాలం టీర్లు సర్వేపూర్తి చేయడం జరిగిందన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం, బ్యూరో ఫిబ్రవరి 05,మేజర్న్యూస్: జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి బహుమతి ప్రదానం చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ పోటీల్లో ఒక్కో విభాగంలో ప్రథమ బహుమతి క్రింద రూ.5వేలు, ద్వితీయ బహుమతికి రూ.3వేలు, తృతీయ బహుమతి క్రింద రూ.2వేలను అందజేశారు. వ్యాసరచన పోటీలో వై.యశ్వంత్ (జెడ్పిహెచ్ఎస్, కెల్ల, గుర్ల మండలం), వై.ప్రణతి (జెడ్పిహెచ్ఎస్, కుమిలి, పూసపాటిరేగ), బి.మానస (ఎంజెపిబిసిడబ్ల్యూఆర్ఎస్, నెల్లిమర్ల) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. వక్తృత్వ పోటీలో పి.సౌభాగ్య (జెడ్పిహెచ్ఎస్, నెల్లిమర్ల), పి.శేషాచార్యులు (ఎపిఎంఎస్, మదనాపురం, గంట్యాడ మండలం), ఎం.కీర్తి (కెజిబివి, తెర్లాం) బహుమతులు గెలుచుకున్నారు. డ్రాయింగ్ పోటీలో బి.దుర్గాలక్ష్మి (ఎంజెపిబిసిడబ్ల్యూఆర్ఎస్, నెల్లిమర్ల), జి.నాని (జెడ్పిహెచ్ఎస్, పిఎస్ఆర్ పురం, గంట్యాడ), ఎ.హారిక (బిపిఎం హైస్కూల్, విజయనగరం) బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్డి అనిత, డిఇఓ బి.లింగేశ్వరరెడ్డి, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# గ్రూప్ 2 విద్యార్ధులకు ఉచితంగా స్టడీ మెటీరియల్



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:ప్రతిభతో పాటు నిరంతర పరిశ్రమ ద్వారా పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈరోజు గ్రూప్ 2 పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి తద్వారా మంచి ఫలితాలు సాధించాలని ఉద్యుక్తులను చేశారు. ఈ మేరకు స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో స్టడీ మెటీరియల్ యొక్క అవసరాన్ని, విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే అందుకు చదువుకునే రోజులు ఉత్తమమని అన్నారు. యుక్త వయసులోనే చదువుకోవడం సాధ్యమవుతుందని వయసు మళ్లిన తర్వాత చదువుపై పట్టు కోల్పోతామన్న విషయాన్ని గ్రహించాలన్నారు. జీవితంలో ఏదైనా సాధించవచ్చు గాని వయస్సు మీరిన తర్వాత చదువుకోవడం సాధ్యపడదని గ్రహించాలన్నారు. పోటీ పరీక్షలకు మరింతగా సాధన చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. తాను సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి డిప్యూటీ స్పీకర్ స్థాయికి ఎదిగినప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించి లేకపోయానన్న బాధ ఎల్లప్పుడూ మనసులో తొలిచి వేస్తుందని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైన తనను సంప్రదించవచ్చు అని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఏ ప్రాంతానికి చెందిన వారైనప్పటికీ ఉచితంగా భోజన ఏర్పాట్లు చేసే యోచనలో ఉన్నామన్నారు. త్వరలో ఆ దిశగా కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేదలకు విద్యా వైద్యంఎక్కడ చేరువవతుందో ఆ ప్రాంతం వర్ధిల్లుతుందన్నది తన ఉద్దేశం అని అన్నారు. గతంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విద్యార్థుల ఉన్నతి చదువుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ను ప్రవేశపెట్టారని దానిని కొనసాగిస్తూనే మరిన్ని పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించినట్లయితే మరింత సేవలు ఆయన ద్వారా పొందవచ్చునని అన్నారు. తాను అధికారం చేపట్టిన తర్వాత నగరంలో జూనియర్ కళాశాల, జేఎన్టీయూ, ఆంధ్ర యూనివర్సిటీ ఎక్స్టెన్షన్ కౌంటర్, కేంద్రీయ విద్యాలయం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ వైద్య కళాశాలను నెలకొల్పు గలిగామని చెప్పారు. నిరాశ, నిస్పృహలను వీడి చదువుపై శ్రద్ధ ఉంచి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్, శ్రీనివాస్ ,మందారవి తదితరులు పాల్గొన్నారు.

## మెలియాపుట్టి తహశీల్దార్గాకే జానకమ్మ



మెలియాపుట్టి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్: మెలియాపుట్టి తాహసీల్దార్ గా కే జానకమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో విశాఖపట్నం జిల్లా కోటవురట్ల మండలం తాహసీ ల్దార్ గా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మెలి యాపుట్టి తాహసీల్దార్ గా పి సరోజినీ ఎక్కడ ప్రజలకు మంచి సేవలు అందించి బదిలీపై అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం కి వెళ్లారు. తాహసీల్దార్ జానకమ్మకు డిప్యూటీ తాసిల్దార్ శంకర్రావు, ఆర్.ఐ. వైకుంఠరావు, విఆర్ఓలు గిరి, అన్నాజీ రావు, శ్యాముల్, మరియు వీఆర్ఏలు, సంఘ నాయకులు ఆమెకు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

## బీసీ లకు గౌరవం ఇచ్చిన పార్టీ టీడీపీ



గుర్ల, ఫిబ్రవరి 5, మేజర్న్యూస్: బీసీలకు గౌరవం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గాసి కోటేశ్వరరావు.. యువత రాజకీయాలకు వచ్చి మంచిని స్వీకరించాలని చెడును దూరం చేయాలని యువతకు జిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత దుర్గాసి కోటేశ్వరరావు అన్నారు. సోమవారం జమ్ము గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం యువత కష్టపడి పని చేయాలన్నారు జిల్లా స్థాయిలో యువత అన్ని గ్రామాల్లో కూడా ఆలోచన చేసి భవిష్యత్తు గల పార్టీకి అండగా నిలవాలని అన్నారు. ప్రతి గ్రామంలో కూడా యువత సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు

## రావివలన పారిశుధ్యం మెరుగుకు చర్యలు



గరుగుబిల్లి, ఫిబ్రవరి5, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావివలస గ్రామములో పారిశుధ్యం మెరుగుపరి చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు.ఈమేరకు గ్రామంలోని ప్రధానవీదితో పాటు పలు వీధుల్లోని పక్కా కాలువల్లోని పూడికలు తొలగించడం జరుగుతుందని గ్రామపంచాయతీ సర్పంచ్ బొచ్చఅప్పుడు, గ్రామ పంచాయ తీ కార్యదర్శి రంభ శశిభూషణ రావు తెలిపారు.అదేవిధంగా పక్కాకాలువల్లోని తొలగించిన పూడికలను గ్రామం శివారుకు ట్రాక్టర్లతో తరలించడం జరుగు తుందని పేర్కొన్నారు. గ్రామపం చాయతీలోని పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుపరిచేందుకు తగు చర్యలు చేపడుతు న్నామని తెలిపారు. పక్కా కాలువల్లో పూడికలు తొల గించిన అనంతరం బ్లీచిం గ్,ఫినాయిల్, వేయించడం జరుగుతుందని గ్రామపంచా యతీ కార్యదర్శి శశిభూషణ రావు తెలిపారు

## వీటి అగ్రహారం లో నూతనంగా ఏర్పాటు చేసిన రహదారికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభోత్సవం



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:నగరంలోని వీటి అగ్రహారం లో నూతనంగా ఏర్పాటు చేసిన రహదారికి, గాంధీనగర్ లో ఏర్పాటుచేసిన పార్కునకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభోత్సవం చేశారు. 36.50 లక్షల రూపాయలతో వీటి అగ్రహారం రహదారిని నిర్మించగా, 18.75 లక్షల రూపాయలతో గాంధీనగర్ పార్కును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్ల కార్పొరేటర్లు చందక శ్రీనివాసరావు, బాలి పద్మావతి మాట్లాడుతూ తమ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు ప్రజోపయోగ నిర్మాణాలు కూడా చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. గత కొన్ని ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన తమ ప్రాంతాలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చొరవతో అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని అన్నారు. వీటి అగ్రహారం జంక్షన్లో ప్రధాన రహదారి మరమతులకు గురై పాదచారులకు, వాహన చోధకులకు ఇబ్బందులు ఎదురయ్యేవని ప్రస్తుతం వెడల్పు రహదారి నిర్మించడంతో సౌకర్యవంతమైన రోడ్డు అందుబాటులోకి వచ్చిందన్నారు. గాంధీనగర్ ప్రాంతంలో నిరుపయోగంగా పడి ఉన్న స్థలంలో చెత్తాచెదారాలు పేరుకుపోయి దుర్గంధ భరిత వాతావరణం ఏర్పడిందని, సమస్యను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దృష్టికి తెచ్చిన వెంటనే వాటిని పరిష్కరించే దిశగా పార్కు నిర్మాణానికి చొరవ చూపారన్నారు. పార్కులో వాకింగ్ ట్రాక్, సేదదీరే ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి మారం బాల బ్రహ్మారెడ్డి, తాళ్రాజు కృష్ణ,బాలి ప్రతాప్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సాయం చేసే గుణం అలవరచుకోవాలి



గుర్ల, ఫిబ్రవరి 5, (మేజర్ న్యూస్) : మానవ సమాజంలో ప్రతి ఒక్కరు సాయం చేసే గుణం అలవాటు చేసుకోవాలని రాష్ట్ర బ్రాహ్మణ సంఘ మహిళ ప్రతినిధి హ్యూమన్ రైట్స్ జిల్లా మహిళా ప్ర %ఎ్ట్ర%తినిధి పద్మలత అన్నారు. సోమవారం గుర్ల గ్రంథాలయంలో విద్యార్థులకు కూర్చుని చదువుకొని స్టడీ కుర్చీలను ఆమె చేతుల మీదగా అందజేశారు. సుమారు 6000 విలువైన కుర్చీలను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఏఎస్ఐ కామేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ వితరణ చేయడం చాలా అరుదుగా ఉంటుందన్నారు ప్రతి ఒక్కరు మంచిగా ఆలోచించి తోటి వారికి సాయం చేయలని ఆలోచన రావాలన్నారు. గ్రంధాలయ ఉపాధ్యాయుడు రామారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇక్కడికి వచ్చి చదువుకోవాలన్నారు విజ్ఞానం వలన మనిషి క్రమశిక్షణ మనిషి నడవడిక మారుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# పిఏసిఎస్ అధ్యక్షులుగా "బొబ్బిలి"నియామకం

### ఉన్నతాధికారుల నుంచి పిఎసిఎస్ అధికారులకు అందినఉత్తర్వులు.... త్వరలోనే ప్రమాణస్వీకారం



గరుగుబిల్లి, ఫిబ్రవరి5, మేజర్ న్యూస్: మండల కేంద్రం ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా పెద్దూరు గ్రామానికి చెందిన బొబ్బిలి వెంకట దామోదర్ ను నియ మిస్తూ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన బొబ్బిలి అప్పలనాయుడు గడిచిన కొద్ది నెలల క్రితం మృతి చెందారు.ఈనేపథ్యంలో తాత్కాలికంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా వల్లరి గుడబ గ్రామానికి చెందిన భత్తల ఫకీరు నాయుడుకు బాధ్యతలు అప్పగించారు. అయితే ప్రస్తుతం పూర్తిస్థాయి పిఎసిఎస్ అధ్యక్షు లుగా బొబ్బిలి వెంకట దామో దర్ ను నియమిస్తూ రాష్ట్ర సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిరంజీ విచౌదరి నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.అదేవిధంగా సభ్యులుగా బత్తల పకీరు నాయుడు తోపాటు తెంటు శ్రీరాములును నియమించారు. ప్రస్తుతం నూతనంగా నియ మించిన పిఏసిఎస్ అధ్యక్షులు మరియు సభ్యులు ఈఏడాది జూలై వరకు బాధ్యతలు నిర్వ హించనున్నారు. నూతన ముగా నియామకం అయిన పిఏసిఎస్ అధ్యక్షులు మరియు సభ్యులతో త్వరలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నారని సీఈవో నడుపూరు గుంప స్వామి తెలిపారు. ఈ సంద ర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు గా తనను నియమించడంపట్ల మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు,ఎంపీపీ ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయు డులకు దామోదర్ కృతజ్ఞతలు తెలిపారు

## శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల పాత్ర చాలా కీలకం

విజయనగరం క్రైమ్ ఫిబ్రవరి5(మేజర్ న్యూస్):విజయనగరం జిల్లా రిజర్వు పోలీసులకు ప్రతీ సం? నిర్వహించే 15రోజులపాటు పునశ్చరణతరగతులను (మొబిలైజేషన్) ఫిబ్రవరి 5న అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అస్మా వర్హీన్ మాట్లాడుతూ – పోలీసు విధులను నిర్వహించినపుడునిష్పక్షపాతంగా, అంకిత భావం, నిజాయితీతో వ్యవహరించి, ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. విధుల్లోనైపుణ్యాన్ని సాధించేందుకు ఆర్మడ్ రిజర్వు పోలీసులకు ప్రతీ ఏడాది నిర్వహించే పునశ్చరణ తరగతులు (మొబిలైజేషను)ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పునశ్చరణ తరగతులను ఫిబ్రవరి 5 నుండి 19 వరకు నిర్వహిస్తున్నామన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని, ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితులనుమెరుగుపర్చేందుకు ప్రణాళికాయుతంగా కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. వీటితోపాటు రిజర్వు పోలీసులవృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శారీరక దారుఢ్యం పెంచేందుకు, వివిధ ఆయుధాల ఉపయోగాలను,ముఖ్యమైన బందోబస్తు విధులను ఏవిధంగా నిర్వహించాలో, ఫైరింగు ప్రాక్టీసు, బాంబు స్క్వాడ్ పనితీరు ఏవిధంగాచేపట్టాలో, మస్కట్ శిక్షణను అందించనున్నట్లుగా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఆర్ఎస్ఐ టి. శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు నారాయణరావు,రామకృష్ణ, శ్రీనివాసరావు, ప్రసాదరావు, నీలిమ, కేశవరావు, అక్షయ్ కుమార్, విజయనగరం, పార్వతీపురం మన్యజిల్లాలకు చెందిన పలువురు ఎఆర్ఎస్ఐలు, ఎఆర్ హెచ్.సి.లు మరియు ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### కరజాడ విద్యార్థులకు పదవ తరగతి

## మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ..

మెలియాపుట్టి ఫిబ్రవరి 05 మేజర్ న్యూస్ :పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరజాడ నందు సోమవారం జరిగింది. ఈ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ .వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మెలియా పుట్టి మండల విద్యాశాఖ అధికారి ఎస్. దేవేంద్రరావు మరియు మల్లారెడ్డి పద్మనాభరావు, విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షల సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్వి చలం ఆర్థిక సహకారంతో యూ టీఎఫ్ రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్లను 35 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరజాడ ప్రాదేశిక సభ్యులు దాసరి రవికుమార్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆర్. రాజశేఖర్ యుటిఎఫ్ పూర్వ కార్యదర్శి కంచరాన రమేష్ ఉపాధ్యాయులు కే.శ్రీరాములు,టీ.గోపాలకృష్ణ,యతిరాజు,బాలరాజు అర్జునుడు,పి.బుద్దు.డీ.దీనబంధు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంచి నీటిపథకాల నిర్వహణకు ఆపరేటర్ల నియామకం

### ప్రతి గ్రామంనుంచి వెలుగు సిబ్బందికి పేర్లుఅందజేయాలి

గరుగుబిల్లి, ఫిబ్రవరి5, మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల్లో మంచినీటి పథకాల నిర్వహ ణకు సంబంధించి ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ఇరువురు ఆపరేటర్లను ఎంపిక చేయడం జరుగు తుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు వెల్లడించారు. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లా డారు. గ్రామపంచా యతీల్లో మంచినీటి పథకాల నిర్వహ ణకు సంబంధించి ఎంపిక చేసిన ఇద్దరు స్వయం సహాయక సంఘాల సభ్యుల పేర్లను మండల వైయస్సార్ క్రాంతి పదం సిబ్బందికి అందజేయాల్సి ఉందన్నారు. ఈమంచినీటి పథకాల నిర్వహణకు సంబంధించి విధిగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు అయిన వారిని మాత్రమే ఎంపిక చేయాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో రక్షితమంచి నీటి పథకాలు నిర్వహణకు సంబంధించి ఇద్దరు ఆపరే టర్లను ఎంపిక చేస్తుండడంతో మంచి నీటి పథకాలు మరమ్మ తులకు గురైన వెంటనే తక్షణమే మెరుగు పరిచి త్రాగునీటి సమస్యకు ఇబ్బందు లు లేకుండా ఉంటుందని ఎంపీపీ రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు లు తెలిపారు.

### నులిపురుగుల నివారణకు
## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి చర్యలు
### మండల పరిషత్ కార్యాలయంలో గోడ పత్రికల ఆవిష్కరణ



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెంజోల్ మాత్రల పంపిణీకి శ్రీకారం చుడుతూ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం ఎంపీడీవో రాధిక ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతి ఏటా ఫిబ్రవరి 9న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం ఒక సంవత్సరం చిన్నారుల నుంచి 19 వీళ్లు నిండిన వారి వరకు మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆ రోజున ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, అధికారుల భాగస్వామ్యంతో మాత్రులను విద్యార్ధులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలను అందించాలని రాధిక అన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పీహెచ్సీ సిబ్బంది వేదమని,ఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో టిడిపి బలోపేతంకు పని చెయ్యాలి



**పాలకొండ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** సీతంపేట మండలం లో నారీశక్తి తెలుగుదేశం నాయకురాలు పడాల భూదేవి నివాసంలో భామిని,సీతంపేట ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు .సోమవారం ఆమె నివాసం లో గ్రామస్థాయి లో పార్టీ బలోపేతం గురించి,బూత్ లెవెల్ లో ఓటర్ జాబితా వెరిఫికేషన్, ఇంటింటికి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాల నిర్వహణ మొదలైన అంశాల పై చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ అంగూరు దసరథనాయుడు,మాజీ ఎంపీపీ సవర కుంపి,మాజీ సర్పంచ్ సవర గంగయ్య, సీనియర్ నాయకులు సవర కూర్మారావు,సవర దేవా, సవర మంగయ్య, గొర్లె శ్రీరాములు, సవర సిమ్మయ్య,సవర మోహన్ పాల్, సవర బాలరాజు, ఆరిక మురళి, పువ్వల కైలాష్, బి.ప్రసాద్, సవర సురేష్, గొర్లె నాగేశ్వ రరావు, మానాపురం నుండి సవర రైకన్నీ, సుభాష్, అడ్డాయి, సింగ పాల్గొన్నారు.

### చంద్రబాబుకు వినతిపత్రం
## అందజేసిన రాయపురెడ్డి కృష్ణ



**వి మాడుగుల, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** రా కదలిరా సభలో మాడుగుల నియోజకవర్గంలో ఉన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జనసేన పార్టీ మాడుగుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాయపురెడ్డి కృష్ణ చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే నాలుగు మండలాల్లో ఉన్న రిజర్వాయర్లు ఏ విధంగా శిధిలావస్థలో ఉన్నాయో వివరించారు. అదే విధంగా లైసెన్స్ సర్వేయర్లు వ్యవస్థ నిర్వీర్యం గురించి 3వేల కుటుంబాలు ఏ విధంగా బాధపడుతున్నాయో, జీవో నెంబర్లతో సైతం వినతిపత్రంను అందజేశారు.

## చేతి పంపుని ప్రారంభించిన ఎంపీ బెల్లాన



**చీపురుపల్లి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జి అగ్రహారంలో సుమారు రూ.1.20 లక్షల ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన చేతిపంపును విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, నాయకులు పతివాడ రాజారావు, రమణ పాల్గొన్నారు.

## జలుమూరు న్యూ తహసిల్దార్‌గా సిహెచ్ నాగమ్మ



**జలుమూరు, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం లో బదిలీ పైన బి సత్యం తహసిల్దార్ గారివిడి వెళ్లగా అ ప్లేస్ ను భర్తీ చేస్తూ నూతనంగా సి హెచ్ నాగమ్మ తహసిల్దార్ భాధ్యతలు తీసుకున్నారు తహసిల్దార్ కార్యక్రమం సిబ్బంది అందరు పరిచయం చేసుకొన్నారు వారి భాద్యతలు సక్రమంగా చేసుకొమ్మన్నారు, నూతనంగా తహసిల్దార్ రావడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు ఎలక్షన్ టైం లో ఎటువంటి ప్రలోభాలకు తోవ లేకుండా అందరు తమ విధులను నిర్వహించలి అన్నారు.

## ఇచ్చాపురంలో పర్యటించిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

**- రోడ్డు భద్రతపై వాహన చోదకులకు అవగాహన**
**- ఎన్నికల నేపథ్యంలో తనిఖీలకు జిల్లాలో నాలుగు చెక్‌పోస్టులు - డిటిసి చంద్రశేఖర్ రెడ్డి**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో నాలుగు సరిహద్దు ప్రాంతాలలో తనిఖీ కోసం ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు శ్రీకాకుళం జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఏ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఇచ్చాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్న పురుషోత్తపురం చెక్‌పోస్ట్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఆయన మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు అక్రమ రవాణా జరగకుండా చూసేందుకు జిల్లాలో నాలుగు చోట్ల చెక్‌పోస్టుల ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఇచ్చాపురం– పురుషోత్తపురం వద్ద కూడా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి, తనిఖీలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనదారులు సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ఆఫ్లైన్ పద్ధతిలో పర్మిట్ తీసుకోవలసిన అవసరం లేదని, ఆన్లైన్లో ఈ పర్మిట్ తీసుకుంటే సరిపోతుందని, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు ఆన్లైన్ పర్మిట్లు తీసుకోవాలని సూచించారు. అన్ని విధాలైన ఎలక్ట్రికల్ వాహనాలకు రోడ్ టాక్స్ పూర్తి మినహాయింపును రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని వివరించారు. రెవిన్యూలో శ్రీకాకుళం జిల్లాను ఉత్తమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మోటార్ వెహికల్ కార్యాలయాలు వద్ద, తనిఖీ కేంద్రాల వద్ద క్యాష్ లెస్, ఫేస్ లెస్ విధానం అమలవు తోందని, మోటార్ వెహికల్ కార్యాలయానికి వెళ్ళనవసరం లేకుండానే రెన్యువల్స్ వంటి 80 శాతం సేవలను ఆన్లైన్ ద్వారా పొందవచ్చునని సూచించారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సేవలు అందించడమే తమ ఉద్దేశమని, ఆ క్రమంలోనే ఆన్లైన్లో సేవలను అందించడం జరుగుతున్నదని అన్నారు. ఈ సమావేశంలో ఎం వి ఐ వెంకటరావు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ దుర్గాప్రసాద్ పార్వతి, అమృత తదితరులు పాల్గొన్నారు.,రహదారి భద్రత పై అవగాహన పురుషోత్తపురం చెక్‌పోస్ట్ ప్రాంగణంలో లారీల డ్రైవర్లకు, ఇబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై డిటిసి ఏ చంద్రశేఖర్ రెడ్డి వారికి అవగాహన కల్పించారు. ఇచ్చాపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించారు.

# రెవిన్యూశాఖ సమస్యల పరిష్కారానికి కృషి



**అరకులోయ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** మండలంలో రెవిన్యూ శాఖ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని స్థానిక తహసీ ల్దార్ పి.సోమేశ్వర రావు తెలిపారు. మన్యం జిల్లా (పార్వతీపురం) పాలకొం డలో తహసీల్దార్ గా పనిచేసిన ఆయ న బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన సోమవారం నాడిక్కడ తహసీల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తనను కలిసిన విలేకరుల తో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. తమ శాఖకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను నియమ,నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. మండల రెవెన్యూశాఖలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నిస్తామన్నారు. దీంతోపాటు ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడంలో కూడా తాము ముందుంటామని ఆయన తెలిపారు. మండలంలో భూ సమస్యలతో బాధపడు తున్న గిరిజన రైతులు ఆధారాలతో తమకు దరఖాస్తులు పెట్టుకుంటే వాటిని పరిశీ లించి, సమగ్రంగా విచారించి అర్హులైన వారికి తగు న్యాయం చేకూరుస్తామని ఆయన చెప్పారు. భూ పట్టాలు, రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు తదితర వంటివి మంజూరు చేయడానికి ఎటువంటి జాప్యం లేకుండా ప్రభుత్వ నిబంధనల ను సరించి గడువులోగా దరఖాస్తుదారులకు అందజేస్తామని తహసీల్దార్ పి.సోమే శ్వర రావు తెలిపారు. నూతన తహసీల్దార్ కు స్థానిక డిప్యూటీ తహసిల్దార్ కె. మత్స్యరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శోభ.మత్స్యరాజు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది సాదరగా స్వాగతం పలికా రు. కాగా! ఇక్కడ తహసీల్దార్ గా పనిచేసి బదిలీపై కురుపాంకు వెళ్లిన ఎ.వేణు గోపాల్ కు ఇటీవల స్థానిక రెవెన్యూ సిబ్బంది వీడ్కోలు పలికారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాల యంలో వేణుగోపాల్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. బదిలీ అధికారి వీడ్కోలు కార్యక్రమం లో గిరిజన ప్రజాప్రతినిధులు, పలు శాఖల ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.

# నిమ్మక జయక్రిష్ణ వొద్దు - సీతంపేట గిరిజనులే ముద్దు

### సీతంపేట గిరిజలకే టీడీపీ టికెట్ కేటాయించాలి

**పాలకొండ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** గతం నుండి ఇప్పటి వరకు వరసుగా నాలుగు పర్యాయాలుగా ఓడిపోయిన నిమ్మక జయక్రిష్ణ కుటుంబానికి టికెట్ ఇవ్వొద్దని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కి మీడియా ద్వారా అభ్యర్ధన చేసిన సీతంపేట గిరిజన నాయకులు అభ్యర్ధన చేశారు. సోమవారం సీతంపేట లో విలేకరులతో మాట్లాడారు. పాలకొండ నియోజకవర్గం రిజర్వుడు నియోజకవర్గం అవ్వటానికి కారణం సీతంపేట మండలం. ఎందుకంటే సీతంపేట లో 99% గిరిజనులే ఉన్నారు. కావున సీతంపేట గిరిజనులు కష్టాలు అక్కడ పుట్టి పెరిగిన గిరిజనులుకే తెలుస్తాయి తప్పా, బయట వ్యక్తి అయినటువంటి జయక్రిష్ణ కి ఇక్కడ సమస్యలు ఏమీ తెలియకపోవటం వలన సమస్యల పరిస్కారంలో పట్టు లేక గిరిజనుల అభిమానాన్ని సంపాదించలేకపోయాడు.అంతే కాకుండా ఎన్నో అవినీతి పనులు చేసిను దోచుకోవడం వలన మా గిరిజనులు తీవ్రంగా నష్టపోయాము. పాలకొండ నియోజకవర్గం లో గత నాలుగు పర్యాయాలుగా టీడీపీ కి2004, 2009, 2014, 2019 ఓటమి కి పాలవుతున్నాము. సీతంపేట మండలంలో గిరిజనులుకే టికెట్ ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాము. అదేవిధంగా భారీ మెజారిటీ తో గెలిపించి నారా చంద్రబాబు నాయుడు కి బహుమతి గా గిరిజన నేతలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమం సీతంపేట గిరిజన నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజవర్గం నాయకులు హిమరక ప్రసాదరావు సమక్షంలో జరిగినది ఈ కార్యక్రమంలో



సీతంపేట సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు బిడ్డిక దమయంతి నాయుడు, మాజీ అరకు పార్లమెంట్ కార్యదర్శి సవర మాలయ్య, రాష్ట్ర సెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రరావు,మాజీ పాలక రాజబాబు, సీనియర్ నాయకులు జనసేన నాయకులు– ఊయిక కోటి, సవర రంగనాథం,సవర రాకేష్,మాజీ ఎంపీపీ ఆరిక లక్ష్మయ్య, నియోజకవర్గ సెల్ నిమ్మక కృష్ణ, సర్పంచ్ సవర మంగయ్య,మాజీ సర్పంచ్ విశ్వనాథం, సోమినాయుడు వెంకట్రావు,ఆరిక తెల్లయ్య, ఉమామహేశ్వరావు, మాజీ సర్పంచ్ మాసయ్య, కూరంగి రామినాయుడు,సవర అప్పారావు, సవర చిన్నారావు, యువనాయకుడు కూరంగి అజయ్ కుమార్ వాల్మోటి సునీల్ మరియు టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గంగుబూడిలో జలజీవన్ మిసన్ పనులను ప్రారంభించిన ఎంపీపీ గేదెల

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలం లోని గంగుబూడి గ్రామం లో సోమవారం ఇంటింటి కొళాయిల ద్వారా మంచి నీరు అందించేందుకు ప్రభుత్వము చేపట్టిన జీవన్ మిషన్ పథకం పనులకు ఎల్ కోట ఎంపీపీ శంకుస్థాపన చేసి ప్రారంభించారు ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ ఇంటికి తాగు నీరు ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు వైసీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఇంటింటి కుళాయిలు ద్వారా త్రాగునీరు పోలవరం కాలువల ద్వారా సాగు నీరు అందించే విదంగా పనులు ప్రారంభించా రు అన్నారు రాష్ట్రము లో ఇంటింటి కుళాయిల పనులు ఎమ్మెల్యే కడుబండి చౌరవతో ఎస్ కోట నియోజక వర్గములో మొదట ప్రారంభమయ్యాయని నేడు 31 లక్షల వ్యయం తో గంగుబూడి సచివాలయ పరిధి లో ఇంటింటి కొళాయి పనులకు శంకుస్థాపన చేశామన్నారు ప్రతి గ్రామం అభివృద్ధి చెంది అన్ని మౌలిక వసతులతో పల్లెలు కళకళలాడాలని సీఎం వై ఎస్ జగన్ ముఖ్య ఉద్దేశ్యం అని అందుకు తగ్గట్టుగా ఎమ్మెల్యే కడు బండి ఎస్ కోట నియోజక వర్గం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తిన్నారని ఎంపీపీ అన్నారు ఇప్పటికే పల్లెల్లో సచివాలము ,ఆర్ బి కె ,ఆరోగ్య రక్షణ కోసం వెల్నెస్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం విద్య వైద్యము తో పాటు ఇతర మౌలిక వసతుల కల్పన పై దృష్టి పెడుతుంది అని అన్నారు ఇప్పటికే ప్రభుత్వము జి ఓ 56 ద్వారా మంజూరు చేసిన నిధులతో చేపట్టే పనులు 45 రోజులలో పూర్తి చేస్తారని అలాగే మరో జి ఓ ద్వారా 15.56 కోట్లు



మంజూరు చేసారని ఈ పనులు త్వరలో ప్రారంభిస్తారన్నారు నిత్యమూ ప్రజల శ్రేయస్సు కోసం కష్టపడుతు అవి నీతి రహిత పాలన అందించాలని ఎంతో తపిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సీఎం జగన్ ని మరొకసారి ఆశీర్వ దించాలని ఎంపీపీ కోరారు ఈ కార్యక్రమము లో సర్పంచ్ గోలగాని ప్రసాద్ ఉపసర్పంచ్ కర్రి ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఖాసాపేటలో మాజీ మంత్రి భార్య కోళ్ల పైడితల్లమ్మ పెద్దకర్మ

### పాల్గొన్న పలువురు రాజకీయ ప్రముఖులు

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు కోళ్ల అప్పలనాయుడు భార్య కోళ్ల పైడితల్లమ్మ గత శుక్రవారం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. సోమవారం ఎల్.కోట మండలం, ఖాసాపేటలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి , రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ అధ్వర్యం లో పైడితల్లమ్మ పెద్దకర్మ నిర్వహించారు ఈ సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు (బేబీనాయన), టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు %ఽ% సాలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఉపాధ్యాయ పట్టభద్రులు గాదె శ్రీనివాసుల నాయుడు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, విశాఖ టీడీపీ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్, ఎస్. కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఒబ్బిన సత్యనారాయణ (సత్తిబాబు), డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన రామునాయుడు, వేపాడ మండలం ఎంపీపీ దొగ్గ సతీష్, ప్రముఖ వైద్యులు నీహారిక హాస్పటిల్ అధినేత రాయవరపు దిలీప్ కుమార్, పొట్నూరు వరలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ, విశాఖ డెయిరీ డైరెక్టర్ కోళ్ల కాటమయ్యలి గారు మరియు పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు కోళ్ల దంపతులను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించడం జరిగింది. అనంతరం కోళ్ల పైడితల్లమ్మ పెదకర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఉన్న రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ గల వివిధ విభాగాల్లో వివిధ హెూదాల్లో ఉన్న తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, పలు రాజకీయ నాయకులు, ప్రముఖులు, అభిమానులు, కోళ్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, మిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాచిపెంట తాసిల్దార్‌గా బాల బాధ్యతలు స్వీకరణ



**పాచిపెంట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పాచిపెంట మండల తాసిల్దార్ గా పి బాల సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆమె శ్రీకాకుళం జిల్లా పలాస రెవెన్యూ డివిజనల్ కార్యాలయం లో పరిపాలన విభాగంలో ఏ వో గా పనిచేస్తూ ఎన్నికల నేపథ్యంలో బదిలీలులో భాగంగా పదోన్నతి పై పాచిపెంట మండల తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎఫ్ ఏ సి తాసిల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎం రాజశేఖర్ డిప్యూటీ తాసిల్దార్ యధా స్థానంలో ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు. మండల తాసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ పి బాల కు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉన్నారు.

## పాలకొండ తహసిల్దార్‌గా వరహాలు



**పాలకొండ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పాలకొండ నూతన తహసిల్దార్ గా వరహాలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం జిల్లా ఆరిలోవ నుండి ఇక్కడ కు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా విఆర్ఓ, సిబ్బంది ఆయన ను కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం పాలకొండ నగర పంచాయతీ పరిధిలో ఏడవ వార్డులో గలబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బియ్యం పంపిణీ ఎలా జరుగుతుందో స్వయంగా పరిశీలించారు.

## సబ్బుల తయారీ కేంద్రం తెరవాలి




**అరకులోయ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో గల గిరిజన సహకార సంస్థ సబ్బుల తయారీ కేంద్రంను వెంటనే తెరవాలని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. గత కొంతకాలం నుంచి మూతబడి ఉన్న సబ్బుల తయారీ కేంద్రంను తెరిచి తమకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ గిరిజన కార్మికులు సోమవారం ఆందోళన చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు సబ్బుల తయారీ కేంద్రం ఎదుట నిరసన తెలిపి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ పాలకులు, అధికారుల అనాలోచిత కారణంగా ఇక్కడి సబ్బుల తయారీ కేంద్రం మూతబడిందని విమర్శించారు. దీంతో సబ్బుల తయారీ కేంద్రంపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా ఈ కేంద్రాన్ని నమ్ముకొని పనిచేస్తూ జీవిస్తున్న గిరిజన కార్మికులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారని ఆయన వాపోయారు. ఇప్పటికైన గిరిజన కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే మూతబడిన సబ్బుల తయారి కేంద్రాన్ని తెరిపించి ఉపాధి కల్పించాలని పాలకులు, అధికారులను ఉమామహేశ్వర రావు కోరారు.

### సీతారాంపురంలో ఉచిత
## గర్భకోశ వ్యాదుల చికిత్సా శిబిరం



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలం లోని ఎల్ కోట సీతారాం పురం గ్రామంలో సోమవారం డాక్టర్ కె గాయత్రీ అద్వర్యం లో ఉచిత పశు గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించి వైద్యం అందించారు. ఈ శిబిరంలో పశువులకు చూలు తనిఖీలు,కృత్రిమ గర్భ దారణ ఇంజెక్షన్లు, ఎదకి రాని పశువుల ను, తిరగ పొర్లుతున్న పశువులకు, గర్భకోశ వ్యాధుల కు వైద్యం అందించినట్లు ఆమె తెలిపారు. ఈ శిబిరంలో రైతులకు ఆడపెయ్యల ఉత్తత్తి పథకం, పశుగ్రాస పెంపకం ప్రాముఖ్యత, ఉపాధి హామీ పథకం ద్వారా పశుగ్రాస పెంపకం మరియు చలి కాలంలో పశు పోషణ మరియు యాజమాన్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కోసం ఆమె పాడి రైతులకు వివరించారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై అవగాహన



**రావికమతం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు లలో ఓట్లు వేయడంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని తహసీల్దార్ ఎస్. రమణారావు తెలిపారు. సోమవారం ఆయన విలేఖ రులతో మాట్లాడుతూ మండలం లో 61 పోలింగ్ కేంద్రాల్లో రోజుకు రెండు కేంద్రాలు చొప్పున ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై ఓటర్ల కు అవగాహన కల్పిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమాల్లోని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు ఓటర్లు విరివిగా పాల్గొని ఈవీఎంలపై అనుమానాలు ఉన్నయెడల నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. మంగళవారం ములకలపల్లి, చీమలపాడు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు ప్రదర్శించనున్నామన్నారు.